





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 25, డిసెంబర్, 2025




# అశ్వారావుపేటలో పర్మిట్ రూమ్‌లు చట్టబద్ధమా..?

**అశ్వారావుపేట ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)** - మండలంలో మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్ అనుమతులు ఉన్నాయా? లేక ఎలాంటి అనుమతి లేకుండానే కస్టమర్లకు సిట్టింగ్ ఏర్పాటు చేసి అక్కడికక్కడే మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తున్నారా? అన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.బెల్ట్ షాపుల వ్యవహారం ఒకవైపు కొనసాగుతుండగానే, మరోవైపు పర్మిట్ రూమ్‌ల పేరుతో చట్ట విరుద్ధంగా మద్యం సేవనానికి అవకాశం కల్పిస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

- అనుమతి లేకుండానే సిట్టింగ్‌లా..?
- ఎక్సైజ్ శాఖ మౌనంపై తీవ్ర సందేహాలు
- ఎక్సైజ్ చట్టానికి విరుద్ధంగా మద్యం సేవనమా..?
- బెల్ట్ షాపుల తర్వాత పర్మిట్ రూమ్‌ల పేరుతో కొత్త అక్రమమా..?
- అధికారులే స్పష్టత ఇవ్వాల్సిన పరిస్థితి

వివరాలు 2 లో..





# నాణ్యమైన మానవ వనరులతో రాష్ట్ర అభివృద్ధి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- మంచి ఆహారం, మెరుగైన విద్య ప్రతి విద్యార్థికి అందించాలి
- గురుకులాలను జిల్లా అధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలి
- ఇందిరా గిరి జల వికాసం క్రింద ప్రతిపాదనలు తయారు చేయాలి
- ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు
- జిల్లాలో విద్య, సంక్షేమం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం సూర్య బ్యూరో :** నాణ్యమైన మానవ వనరులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో

2లో



# క్రిస్టియన్ సోదర,సోదరీ మణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి తుమ్మల

**ఖమ్మం సూర్య బ్యూరో :** క్రిస్టియన్ సోదర, సోదరి మణులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపించిన క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి సదా ఆచరణీయమని మంత్రి తుమ్మల తన శుభాకాంక్షలు పేర్కొన్నారు ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు అని మంత్రి తెలిపారు



# పత్తి దళారుల జీరో దందా..!

**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**- మండలపరిధిలో పత్తి దళారుల అక్రమ సామ్రాజ్యం అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతోంది. ములకలపల్లి మండల వ్యాప్తంగా రైతాంగం పత్తి పంట అధిక సంఖ్యలో పండిస్తుంటారు. పత్తి పంట పండించే రైతన్నలను నిలువునా దోపిడీ చేసేందుకు కొంతమంది దళారీ వ్యాపారులు తమ ఇళ్ళ ముందే కాంటాలు ఏర్పాటు చేసుకొని మార్కెట్ యార్డులు వచ్చే ధర కంటే తక్కువ కొనుగోలు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

3వ పేజీలో...

- లక్షల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి గండి
- చెక్ కట్టకుండా బోర్డర్ దాటుతున్న వందల లారీలు
- అనుమతులు లేకుండా పత్తి కొనుగోళ్ళు




# మీ డబ్బు- మీ హక్కు'ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

6లో

# అశ్వారావుపేటలో పర్మిట్ రూమ్‌లు చట్టబద్ధమా..?

మొదటి పేజీ తరువాయి

### చట్టం ఏమంటోంది..?

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ చట్టం మరియు ప్రభుత్వ మద్యం పాలసీ ప్రకారం రిటైల్ మద్యం దుకాణాలకు (ఏ4 లైసెన్స్)అక్కడికక్కడే మద్యం సేవించేందుకు అనుమతి లేదు.మద్యం సేవించేందుకు ప్రత్యేకంగా పర్మిట్ రూమ్ లైసెన్స్ ఉండాలి.పర్మిట్ రూమ్‌కు ప్రత్యేక లైసెన్స్,ప్రత్యేక ప్రాంగణం,నిర్ణీత సమయాలు,భద్రత, పరిశుభ్రత నిబంధనలు తప్పనిసరి అని నిబంధనలు చెబుతున్నాయి.కానీ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా సిట్టింగ్ ఏర్పాటు చేయడం చట్టప్రకారం నేరం.

### అనుమతులున్నాయా,,? లేనట్లేనా,,?

అశ్వారావుపేట మండలంలో ఎన్ని పర్మిట్ రూమ్‌లకు అధికారిక అనుమతి ఉంది..? ఏ మద్యం దుకాణాలకు పర్మిట్ రూమ్ లైసెన్స్ మంజూరైంది? అన్న విషయాలపై ఇప్పటివరకు ఎక్సైజ్ శాఖ నుంచి స్పష్టమైన సమాచారం బయటకు రాలేదు. ఇదే అనుమానాలకు తావిస్తోంది.స్థానికుల కథనం ప్రకారం కొన్ని దుకాణాల వద్ద కుర్చీలు, టేబుళ్లు వేసి బహిరంగంగానే మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తున్నారు, కానీ అక్కడ పర్మిట్ రూమ్ అనుమతి ఉందో లేదో తెలియని పరిస్థితి నెలకొంది.

### ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ ఎక్కడ?

చట్టబద్ధంగా పర్మిట్ రూమ్ నడవాలంటే ఎక్సైజ్ అధికారుల నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి.కానీ అశ్వారావుపేటలో ఈ పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో కనిపించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల విషయంలోనూ ఇదే పరిస్థితి కొనసాగిందన్న విమర్శలు ఉన్నాయి.

### పీసా ప్రాంతాల్లో మరింత తీవ్రమైన ఉల్లంఘన..?

మండలంలోని పలు గ్రామాలు పీసా చట్టం (1996) పరిధిలోకి వస్తాయి.

ఈ చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాల్లో మద్యం నియంత్రణపై గ్రామ సభకు హక్కు ఉంది.అయితే పర్మిట్ రూమ్ అనుమతులు ఉన్నా,గ్రామ సభల అభిప్రాయం తీసుకున్నారా? అన్న ప్రశ్నకు సమాధానం లేదు.

### స్థానిక ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలు..

%అశ్వారావుపేటలో ఎన్ని పర్మిట్ రూమ్‌లకు చట్టబద్ధ అనుమతి ఉంది? అనుమతి లేకుండా సిట్టింగ్‌లు నిర్వహిస్తున్న దుకాణాలపై చర్యలు ఎప్పుడు?

### పర్మిట్ రూమ్ లైసెన్సుల జాబితాను ప్రజలకు వెల్లడిస్తారా?

### పీసా ప్రాంతాల్లో ఈ అనుమతులు ఎలా ఇచ్చారు?

బెల్ట్ షాపులపై చర్యలు లేని పరిస్థితిలో ఇప్పుడు పర్మిట్ రూమ్‌ల పేరుతో మరో అక్రమానికి తలుపులు తెరవడం పాలనా వైఫల్యానికి నిదర్శనంగా మారుతోంది.ఇప్పటికైనా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ స్పష్టత ఇవ్వకపోతే,అశ్వారావుపేటలో మద్యం వ్యాపారంపై ఉన్న అనుమానాలు ఆరోపణలుగానే మారే ప్రమాదం ఉంది.

### చట్టం ఏమంటుంది?

రిటైల్ మద్యం దుకాణాలు (ఏ4 లైసెన్స్)...లైసెన్స్ ఉన్న దుకాణంలో మద్యం విక్రయం మాత్రమే చేయాలి..అక్కడికక్కడే మద్యం సేవించేందుకు అనుమతి లేదు..కుర్చీలు, టేబుళ్లు వేసి సిట్టింగ్ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధం..ఉల్లంఘన జరిగితే లైసెన్స్ సస్పెన్షన్ / రద్దు,జరిమానా, కేసు నమోదు

### పర్మిట్ రూమ్

ప్రత్యేకంగా పర్మిట్ రూమ్ లైసెన్స్ ఉండాలి....రిటైల్ షాపు లైసెన్స్‌తో పర్మిట్ రూమ్ నడపలేరు...నిర్ణీత ప్రాంగణం, సమయం, భద్రతా నిబంధనలు తప్పనిసరి...అనుమతి లేకుండా సిట్టింగ్ నిర్వహిస్తే ఎక్సైజ్ చట్టం ప్రకారం నేరం.

### ప్రభుత్వ మద్యం పాలసీ

బెల్ట్ షాపులు పూర్తిగా అక్రమం...ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విక్రయాలు నిషేధం...దేవాలయాలు, విద్యాసంస్థల సమీపంలో మద్యం సేవనానికి అనుమతి లేదు.

# నాణ్యమైన మానవ వనరులతో రాష్ట్ర అభివృద్ధి





మొదటి పేజీ తరువాయి

విద్య, సంక్షేమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి మధిర నియోజకవర్గ పరిధిలో చేపట్టిన 3 మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలను అభివృద్ధి చేయడంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే మరొక పాఠశాలను వెంటనే ఎంపిక చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఆంగ్లం, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టు లలో అత్యున్నతమైన బోధన చేసే టీచర్లను గుర్తించి వారి ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు వచ్చే విద్యాసంవత్సరం నాటికి అందుబాటు లోకి తీసుకుని రావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జనవరి 15 లోపు ఇంటర్ విద్యా సంస్థల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, జిల్లాలో నూతనంగా మంజూరైన 5 జూనియర్ కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకులాలకు సంబంధించి డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. గురుకులాలో ఉన్న పిల్లలను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నెలకు ఒకసారి విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ కార్డు తయారు చేయాలని అన్నారు. పిల్లలు కొంచెం అనారోగ్యం బారిన పడిన వెంటనే అవసరమైన చికిత్స అందించాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. గురుకులాల సందర్శన సందర్భంగా జిల్లా అధికారులు బోధన పద్ధతులు, నాణ్యమైన ఆహారం, రన్నింగ్ వాటర్, పరిసరాల పరిశుభ్రత, పిల్లల ఆరోగ్యం, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. భవిష్యత్తు లో సంక్షేమ హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, అక్కడ ఏమైనా తప్పుడు రిపోర్టులు అందించినట్లు తెలిస్తే పరిశీలించిన జిల్లా అధికారులపై కూడా చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆన్ లైన్ పద్ధతిలో స్పెషల్ క్లాస్ తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. గురుకులాలను వీలైనంత వరకు సొంత భవనాలలో నడపాలని, అవసరమైన చోట నూతన హాస్టల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం, మంచి నైపుణ్యాలు, నాణ్యమైన సౌకర్యాలు, ఆరోగ్యం, విద్య చిన్నతనం నుండి అందిస్తే మన రాష్ట్రానికి మంచి సంపద సృష్టించే మానవ వనరులు తయారు అవుతారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలను రెన్యువల్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలను చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి రెన్యువల్ చేసిన విద్యాశాఖ అధికారిపై చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి హాస్టల్స్ కు ప్రతి 3 నెలలకు ఒకసారి బిల్స్ చెల్లించడం జరుగుతుందని, దీనికి సంబంధించి అవసరమైన డాక్యుమెంటేషన్ ఎప్పటి కప్పుడు సిద్ధం చేయాలని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు సోలార్ పంపు సెట్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని, ప్రభుత్వ కార్యాలయాల పైన తప్పనిసరిగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు చివరి లబ్ధిదారుల వరకు చేరుకునేలా అధికారులు పని చేయాలని అన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం ఇతర రంగాలలో చేపట్టే పనులు అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అసెంబ్లీలోనే సభ్యులకు ఎఫ్.ఆర్.ఎస్. అమలు చేస్తుందని, అదే విధంగా జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారీతనంతో పని చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యా, సంక్షేమ కార్యక్రమాల అమలుపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో లక్షా 73 వేల మంది పిల్లలు చదువుతున్నారని, ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా టీచర్ల, విద్యార్థుల హాజరు నమోదులో ఖమ్మం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు.యూ.ఐ.డి.సి లో పాఠశాలల వివరాలు అప్ డేట్ చేయడంలో ఖమ్మం జిల్లా 100 శాతం పని చేస్తుందని అన్నారు. డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా కేటాయించిన 7.18 కోట్ల నుంచి నాగులవంచ, మహాదేవపురం, బరిగండ్ల పాడు 3 పాఠశాలల అభివృద్ధి కొరకు చర్యలు చేపట్టామని అన్నారు. ఫోనెటిక్స్ ద్వారా రీడింగ్ స్కిల్స్ విద్యార్థులలో పెంచేందుకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం చేపట్టామని, దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా సంస్థలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం 2 కోట్ల 96 లక్షల మంజూరు చేసిందని, వీటిని మార్చి 2026 లోపు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఏటీసీ నిర్మాణం పూర్తి చేసుకున్నామని, మధిర, సత్తుపల్లి ఏటిసి మంజూరు కావడం జరిగిందని, పాలేరు, వైరా నియోజకవర్గాలకు సంబంధించిన ఏటీసి కేంద్రంకు ప్రభుత్వ పరిపాలన అనుమతులు రావాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాలయాలను తనిఖీ నిర్వహిస్తూ ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రత మొదలగు అంశాలను పరిశీలించి ప్రతి వారం రివ్యూ చేసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో సంక్షేమ శాఖ ద్వారా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఫౌండేషన్ కోర్సు వల్ల అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఐటిడిఏ పిఓ బి. రాహుల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

**ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్) –**

క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర, సోదరీమణులకు, నియోజకవర్గ ప్రజలకు ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ కిస్మిస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దయామయుడు గాను కరుణామయుడు గాను ఆరాధన అందుకునే గొప్ప దైవం క్రీస్తు యేసు అని ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రిస్టమస్ పండుగ జరుపుకొని ఎంతో పవిత్రంగా భావిస్తారని హరిప్రియ అన్నారు. క్రీస్తు యేసు చూపిన మార్గంలో పయనించే ప్రేమ కరుణ త్యాగం శాంతి వంటి లక్షణాలను అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని ఆమె కోరారు.

## వాకర్స్ గ్రౌండ్లో సెమీ క్రిస్టమస్ వేడుకలు



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –**స్థానిక జెకె కాలనీ సింగరేణి హై స్కూల్ వాకర్స్ గ్రౌండ్లో సెమి క్రిస్టమస్ వేడుకలలో జరుపుకున్నారు.సందర్భంగా విమల ఇమ్మానియేల్ క్రిస్టమస్ కేక్‌ను కట్ చేసి వాకర్స్ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.

# కొండా లక్ష్మణ్ ఉద్యాన వర్సిటీ 'బెస్ట్ ఎంప్లాయ్'గా ఎండి హుస్సేన్



**అటెండర్ స్థాయి నుండి ఏఈఓ వరకు.. హుస్సేన్ ప్రస్థానం స్ఫూర్తిదాయకం**

**అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానానికి దక్కిన అరుదైన గౌరవం**

**అశ్వారావుపేట టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం 11వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానంలో పనిచేస్తున్న అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ (ఏఈఓ) ఎండి హుస్సేన్ కు విశ్వవిద్యాలయం 'ఉత్తమ ఉద్యోగి' అవార్డుతో సత్కరించింది.

**కృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ..**

హుస్సేన్ వృత్తిపరమైన ప్రస్థానం ఎందరికో ఆదర్శం. ఆయన 1991లో విశ్వవిద్యాలయంలో సాధారణ అటెండర్గా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. తన విధి నిర్వహణలో చూపిన అంకితభావం కారణంగా మొదట రికార్డు అసిస్టెంట్గా, ఆపై 2007లో అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్గా పదోన్నతులు పొందారు. గత 18 సంవత్సరాలుగా అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానంలోనే ఉంటూ రైతులకు, సంస్థకు విశేష సేవలందిస్తున్నారు. విశ్వవిద్యాలయ స్థాయిలో ఈ ప్రతిష్టాత్మక అవార్డు హుస్సేన్ కు వరించడం పట్ల స్థానిక పరిశోధన స్థానంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆయన సేవలను గుర్తించి అవార్డు అందజేయడం తమ సంస్థకే గర్వకారణమని తోటి శాస్త్రవేత్తలు, అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరూ కలిసి హుస్సేన్ ని ఘనంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



# కాకర్లను ఆదర్శ పంచాయతీగా నిలుపుతా

**గ్రామంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారంతో ముందుకు వెళదాం**

**సర్పంచ్ బానోత్ బుల్లి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాకర్ల గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా నిలుపుతానని సర్పంచ్ బానోతు బుల్లి తెలిపారు. గ్రామ పంచాయతీని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని ఆమె అన్నారు. కాకర్ల గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తండా గ్రామ ప్రజల తాగు నీటి సమస్యకు అతి త్వరలోనే పరిష్కారం చూపుతానన్నారు. కాకర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద నుంచి పంచాయితీ కార్యాలయం వరకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీని నిర్మాణం కొరకు సమస్యను వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లి డ్రైనేజీ నిర్మాణం జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామపంచాయతీ ప్రజలను సమన్వయం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి పరచుకుంటూ ముందుకు వెళ్తానన్నారు. కాకర్ల సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన బానోతు బుల్లి ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, ఉపసర్పంచ్ రచ్చబంటి కోటేశ్వరరావు, సొసైటీ మాజీ చైర్మన్ చీమలపాటి బిక్షం, చెరుకుమల్లి నవీన్, జల్లిక రాధాకృష్ణ, సోబ్బని లాలయ్య, కంచిపోగు రాజశేఖర్, మిర్యాల ఫ్రాన్సిస్, వెంకన్న, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యులతో మొదటి సమావేశం నిర్వహించిన సర్పంచ్ పగడాల రమాదేవి





**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొంది ప్రమాణ స్వీకారాలు నిర్వహించిన అనంతరం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి ఆధ్వర్యంలో వార్డు సభ్యులతోమొదటి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా గ్రామపంచాయతీ వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం వార్డు సభ్యులు కృషి చేయాలని ఆమె కోరారు. కలిసికట్టుగా పనిచేసే పంచాయతీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నడుం బిగించాలని సర్పంచ్ పగడాల రమాదేవి అన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. తమ వార్డులలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వార్డు సభ్యులను కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని దాస్తండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య చందర్ సింగ్ రాథోడ్ బుధవారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యల ను విన్నవించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ అతి త్వరలోనే అన్ని సమస్యల పరిష్కరణకు కృషి చేస్తారని తెలిపినట్లు తెలిపారు. ఎంపీ ని కలిసిన వారిలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య ఈశ్వర్ నాయక్, మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు రూపావత్ శ్రీనివాస్, టేకులపల్లి మండల నాయకులు లకావత్ లాలు తదితరులు ఉన్నారు.



# పత్తి దళారుల జీరో దందా..!

మొదటి పేజీ తరువాయి



మండలపరిధిలోని జగన్నాథపురం కేంద్రంగా అనధికార పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వానికి రూపాయి కూడా చెల్లించకుండా జీరో దందా సాగిస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక లారీకి 20 టన్నుల పత్తి లోడ్ చేస్తుంటారు. తెలంగాణలో పెద్ద ఎత్తున కొనుగోలు చేసి ఆంధ్రాలో విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ మేరకు రైతన్నలు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క టన్నుపత్తికి రూ 750 చొప్పున 20 టన్నుల లారీ లోడుకు సుమారు రూ 17వేలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. చెక్పోస్టులు ఉన్నప్పటికీ చెస్ కట్టకుండా వందలాది లారీలు నిర్బంధం లేకుండా బోర్డర్ దాటుతున్నాయి. అనుమతులు, బిల్లులు లేకుండానే రైతుల వద్ద నుంచి పత్తిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. దీంతో రాష్ట్ర ఖజానాకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని అధికారిక కొనుగోలు కేంద్రాలు మూతపడినట్లుగా మారగా, దళారుల అక్రమ కేంద్రాలే దర్జాగా నడుస్తున్నాయి. రైతులను మోసం చేస్తూ తక్కువ ధరలకు పత్తి కొనుగోలు చేయడం, తూకాల్లో అక్రమాలు చేయడం సాధారణంగా మారిందని రైతులు వాపోతున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి కొందరు అధికారుల మౌన సహకారం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కళ్లముందే లారీలు తిరుగుతున్నా ఎలాంటి తనిఖీలు లేకపోవడం అనేక సందేహాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖలు మేల్కొని అక్రమ పత్తి కొనుగోలు కేంద్రాలపై మెరుపు దాడులు నిర్వహించాలని, చెక్పోస్టుల వద్ద కఠిన నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పత్తి దళారుల జీరో దందా మరింత రెచ్చిపోతూ రాష్ట్ర ఆదాయాన్ని పూర్తిగా కబళించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**నోటీసులు ఇచ్చిన దమ్మపేట మార్కెట్ కమిటీ అధికారులు**

దమ్మపేట మార్కెట్ కమిటీ అధికారుల కనుసన్నలలోనే ఈ దందా జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ వ్యాపారుల. జగన్నాథపురం గ్రామానికి వచ్చినప్పటికీ దళారి వ్యాపారులను ఏమీ అనకుండా కేవలం నోటీసులు జారీ చేసి వెళ్లారు. అదేమిటోని కొంతమంది రైతన్నలు ప్రశ్నించినప్పటికీ సమాధానం చెప్పకుండా ముఖం చాటేసారు అన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న దళారి వ్యాపారులను కట్టడి చేయాల్సిన అధికారులు నోరు మెదుపుకుండా వెళ్లడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నోటీసులు జారీ చేసే సమయంలోనే గ్రామంలోని వివిధ దళారుల స్థావరాల్లో సుమారు 5 వరకు లారీలు లోడ్ అవుతున్న వాటి గురించి కనీసం పట్టించుకోకుండా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం గమనార్హం.

**ఫోన్ లిఫ్ట్ చేయని మార్కెట్ కమిటీ సెక్రెటరీ**

ఈ విషయమై దమ్మపేట మార్కెట్ కమిటీ సెక్రెటరీ ని ఫోన్ లో సంప్రదించాలని ప్రయత్నించగా స్పందించలేదు.

# భద్రాద్రి వాసికి అరుదైన గౌరవం



**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** ఫిబ్రవరి రెండవ వారంలో విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో ఫోరమ్ ఫర్ ఎన్విరాన్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న సెమినార్లో ప్రసంగించడం కొరకు, భద్రాచలం వాసి, పర్యావరణ వాది, న్యాయవాది పామరాజు తిరుమలరావుకి సంస్థ చైర్మన్ డాక్టర్ సి. హెచ్. హనుమంతరావు ఆహ్వానం పంపించారు. న్యాయవాది తిరుమలరావు గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ గా పని చేస్తూ, పర్యావరణం కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా న్యాయవాది తిరుమలరావుని భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకటరావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, పాకాల లక్ష్మి దుర్గాప్రసాద్, జి. యస్. శంకరరావు, సోమరౌతు శ్రీనివాస్, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, ప్రముఖ కవులు ఎన్. సి.హెచ్. చక్రవర్తి, మాల్యశ్రీ, డా. వీధుల రాంబాబు, కె.వి.వి.యస్. మూర్తి,విద్యావేత్త టి. సిద్దులు, డా. హిమబిందు, బోగాల శ్రీనివాసరెడ్డి, గోళ్ళ భూపతిరావు, యేగి సూర్యనారాయణ, డా. కె.రవికుమార్, డా. పి. విజయరావు, డా. రాజశేఖర్, డా. కె. ప్రభాకర్, డా. శివరామకృష్ణ, పి. దేశప్ప, రాజా శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, సీనియర్ న్యాయవాదులు పి. కృష్ణ కుమార్, ఎం.వి.రమణారావు, జి.నాగరాజు, నందూరి శ్రీనివాస్, ఎం.వి.ప్రసాద్, కొదాలి శ్రీనివాసన్, పేరాల నాగరాజు, ఎం.వి రమణ తదితరులు అభినందించారు.

# నేడే ఏసుక్రీస్తు జన్మించను





### పశువుల పాకలో పుట్టిన ఏసుక్రీస్తు

### ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా సూర్య దినపత్రిక ప్రత్యేకతనం...

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఏసుక్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ గా జరుపుకుంటారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా మండల వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటిన కరుణామయుడుగా, దయామయుడుగా ఆయన క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్. క్రీస్తు జన్మించిన రోజు కావడం వల్లే క్రిస్మస్ జరుపుకుంటున్నారు.యేసు అంటే రక్షకుడు అని అర్థం..క్రిస్మస్ క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ దేవుడు కొలువు తీరేది ఆత్మలో అయితే...దానికి మార్గం–క్రీస్తు బోధించిన ప్రేమతత్వం, కరుణా,క్షమ, సంపూర్ణ మానవత్వమే మనిషిని మహాపురుషుడిగా, దైవ స్వరూపిడిగా మారుస్తుంది. ఇదే క్రిస్మస్ పర్వదినం ద్వారా సమస్త మానవాళికి అందే శుభసందేశం కొంతమంది క్రైస్తవులు డిసెంబర్ 25న మరి కొంతమంది అర్థ డాగ్స్ చెందిన క్రైస్తవులు జనవరి 7న క్రిస్మస్ ను జరుపుకుంటారు. రెండు వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంతమంది జనాభా ఉన్నారో లెక్కించాడు. సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబర్ 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు. అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరితో జోసెఫ్ కి పెళ్లి కుదిరింది. ఒక రోజున మేరీకి గాబ్రియేలు అనే దేవదూత కలలో కనబడి ఓ మేరి! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మిస్తావు నీకు పుట్టే బిడ్డకు ఏసు అని పేరు పెట్టాలి అతడు దేవుని కుమారుడు అని చెప్పాడు. నజరేయుడైన యేసుగా కూడా పిలవబడే ఈయన క్రైస్తవ మత మూలపురుషుడు ఇందులో క్రీస్తు అన్న పదము గ్రీకు భాషలో క్రీస్తోస్(అభిషిక్తుడు)అని అర్థం వచ్చే పదం నుండి పుట్టిన మకుటం ఇది హీబ్రూలో యేసయ్యకు సమానార్థము కల పదము రెండు వేల సంవత్సరాల క్రితం సంగతి. ఒక అభాగ్యురాలు సమాజ నిరాపేక్షకు గురైన ఒక స్త్రీ ఆ జనం ఎదుట దోషిగా నిలబడింది. ఆమె చుట్టూ ఉన్నవారి చేతుల్లో రాళ్లు పాపం చేసిన వారిని రాళ్లతో కొట్టి చంపడం ఆ దేశంలో ఉన్న దారుణమైన ఆచారం ఇంతలో వారి మధ్యలోకి ఒక ఆజానుబాహు వచ్చాడు. ఆయన ముఖంలో తేజస్సు రాళ్లతో కొట్టబోతున్న వారు ఒక క్షణం ఆగారు మీలో పాపం చేయని వారు ఎవరు? పాపం చేయని వారు ఎవరైనా ఉంటే, ముందుగా వారే రాయి విసరండి అన్నాడాయన. అంతా ఒక్కసారి వెనుతిరిగారు. వారి చేతుల్లోనే రాళ్లు కింద పడ్డాయి. ఆమె చేతులో జోడించి ఆయన ముందు మోకరిల్లింది. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు పాపం చేసిన వారికి శిక్ష విధించడం కాదు పాపమే మరణించాలి అలా జరిగితే పాపం లేని మనిషి పాప రహితుడైన ఏసుక్రీస్తుల మారతాడని దేవుని నమ్మకం అందుకే నశించిన దాన్ని వెదికి రక్షించే నిమిత్తం ఆయన తన ఆదిత్య కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకానికి పంపాడని విశ్వసిస్తారు. అలా సమస్త మానవాళి పాప పరిహారార్థం దేవుడు నరుడుగా జన్మించిన పవిత్రమైన రోజు క్రిస్మస్. ఏసుక్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో ఒక నక్షత్రం వెలిసింది.ఆ నక్షత్రాన్ని అనుసరించి వెళ్లి బాల యేసు దర్శించిన ముగ్గురు జ్ఞానులు పరమానంద భరితులయ్యారు.ఆ సంతోషానికి గుర్తుగా వారు బాల ఏసుకు మూడు కానుకలను సమర్పించారు. అవి బంగారం, బోలం, పరిమళ సాంబ్రాణి, వారు సమర్పించిన బంగారం క్రీస్తు ప్రభువు పరిశుద్ధతకు పవిత్రతకు చిహ్నంగా కనబడుతుంది బోళం సమర్పణకు సూచన తండ్రి అయిన దేవుడు తన కుమారుడైన ఏసుక్రీస్తును ప్రేమతో సమర్పించిన రీతిలో అందరూ ఒకరి పట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిగి ఉండడం, ద్వేషాన్ని విడ నాడటం క్రిస్మస్ పర్వదినం ప్రాముఖ్యం ఇక ఆనాడు జ్ఞానులు కానుకగా సమర్పించిన పరిమళ సాంబ్రాణి ఆరాధనకు సూచనగా లేఖనాలు పేర్కొంటాయి. అహంకారంతో అవమానం వినయ విధేయతలతో జ్ఞానం కలుగుతాయి నీ కన్నతండ్రి హితోపదేశం విను నీ తల్లి వృద్ధాప్యంలో ఉంటే ఆమె నిర్లక్ష్యం చేయకు ఇవి క్రీస్తు పలికిన అమృత వాక్కులు తప్పిపోయిన గొర్రె వంటి అమాయక ప్రజలను వెదికి రక్షించేందుకు ఈ లోకంలోకి వచ్చిన ప్రభువుగా ఆయనను కీర్తిస్తారు. ఇందుకు సాదృశ్యంగా ఆయన జన్మించినప్పుడు ఆ శుభ వర్తమానం అమాయకులైన గొర్రెల కాపరులకే ముందుగా తెలియడం అర్చర్యానుభూతి ఏసుక్రీస్తు యొక్క దేవుడి కృప కలిగించే విషయం.

# సమర్థవంతంగా పనిచేయాలి

### ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందించాలి

### సర్పంచ్‌ల అభినందన సభలో ఎమ్మెల్యే పాయం





**మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్) –** స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఘన విజయం సాధించిన మణుగూరు మండల సర్పంచులు, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను గౌరవిస్తూ నిర్వహించిన ప్రజాప్రతినిధుల అభినందన సభను జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ, గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారంలో అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే శాసనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలనే లక్ష్యంతో ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందించడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.అభినందన సభ ప్రజాప్రతినిధులు,ప్రజల మధ్య బలమైన అనుబంధానికి ప్రతీకగా నిలిచింది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు,14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మహిళ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సిరియాల చైతన్య నాయుడు, కాటబోయిన నాగేశ్వరావు,నాయకులు కృష్ణంరాజు, సామ శ్రీనివాస రెడ్డి గారు, దొబ్బల వెంకటప్పయ్య, జిల్లా మహిళా కార్యదర్శి గడ్డి కనకలక్ష్మీ, జిల్లా అధ్యక్షురాలు భోగినేని వరలక్ష్మి, మండల ముఖ్యనాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# అంబరాన్ని అంటిన నవభారత్ 46వ క్రీడా వార్షిక సంబరం








**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** పట్టణ పరిధిలోని నవభారత్ పబ్లిక్ పాఠశాల 46వ వార్షిక క్రీడా దినోత్సవ సంబరాలు బుధవారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, గౌరవ అతిథిగా సిహెచ్ కాంతారావు పిడి గ్రేడ్ 2నేషనల్ వాలీబాల్ రిఫరీ,పాఠశాల కరెస్పాండెనట టీ.సంతోష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.వి.కే ప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు నవ భరత్ పాఠశాల విద్యార్థులు ఈ విద్య సంవత్సరం వివిధ క్రీడలలో జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభను కనబరిచారన్నారు.అనంతరం అతిధులు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన మార్చి ఫాస్ట్ కవాతుని తిలకించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ విద్యా సంవత్సరం క్రీడాజ్యోతిని వెలిగించే గౌరవాన్ని బండారి నాగచైతన్య దక్కించుకున్నాడు.అనంతరం విద్యార్థులకు అథ్లెటిక్స్ ట్రాక్ పై 17క్రీడా అంశాల్లో పోటీలను క్రీడా శిక్షకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ చిన్నారులు ప్రదర్శించినదేశ భక్తి, క్రీడా నృత్యము, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఆకృతులు గల పిరమిడ్లు, వ్యాయామం వల్ల శరీరధారుడ్యం పెంపొందించుకోవచ్చునని తెలిపే నృత్యం, ప్రపంచ శాంతిని ప్రబోధించే నృత్యము ప్రదర్శకులను ఆలోచింపచేసాయి. పాఠశాల వ్యాయామశిక్షకులు ఎన్.లక్ష్మి వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిధులు చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవ భరత్ పాఠశాల లోగో ఐన శ్రద్ధవనే లభత్ జ్ఞానం అనేదే అత్యంత స్ఫూర్తి దాయకం అని జ్ఞానం తోనే జీవితం లో రాణించగలం అని, విద్యార్థి దశ లో క్రీడలు శారీరికంగా, మానసికంగా ఆరోగ్యంనీ పెంపొందిస్తాయి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తి ల కన్న ఆదర్శనీయం అని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో గెలిచిన విజేత లకు బహుమతి ప్రదానం జరిగింది.అనంతరం పాఠశాల జెండాను అవనతం చేసి కార్యక్రమాన్ని ముగించారు.

# కంది ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం

### పేదలకు అండగా ఉంటాం..కంది సుబ్బారెడ్డి



**మణుగూరు ఆర్‌సి / పినపాక,సూర్య (మేజర్ న్యూస్) –** పేద కుటుంబాలకు కంది ఛారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ అండగా నిలుస్తుందని ట్రస్ట్ చైర్మన్ కంది సుబ్బారెడ్డి తెలియజేశారు. బుధవారం పినపాక మండలంలోని ఉప్పాక గ్రామంలో దుర్గం నరసింహారావు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు దశదినకర్మల నిమిత్తం రూ 2000లు, 25 కేజీల బియ్యం స్థానిక సర్పంచ్ మట్ట బాబురావు , ఉపసర్పంచ్ కోడం రామ్మోహన్ చేతుల మీదుగా అందజేసారు. కంది ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో పేద కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందుతే వారికి 50 కేజీల బియ్యం అందజేసినట్లుగా కూడా తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రం లోని క్రైస్తవ సోదరులకు రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, ప్రేమ, ఏసు క్రీస్తు బోధించిన మార్గం ప్రపంచ మనవాళికి ఆచరణీయమని ఖురేషి అన్నారు. క్రైస్తవ సోదరులు క్రిస్మస్ ను సంతోషకరంగా జరుపకోవాలాని ఆకాంక్షించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**మున్సిపల్ కమిషనర్ బి. నాగరాజు**



అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని మున్సిపల్ కమిషనర్ బి. నాగరాజు పేర్కొన్నారు. బుధవారం అశ్వరావుపేట మున్సిపల్ కార్యాలయంలో "స్వచ్ఛ సర్వేక్షన్ 2025 – 2026" అంశంపై మున్సిపల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవజాతుల మనుగడ కోసం పర్యావరణాన్ని రక్షించుకోవడం అత్యవసరమని, కాలుష్యం మనుషుల జీవితాలకు ముప్పు గా మారిందని తెలిపారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ద్వారా మాత్రమే కాలుష్య నిర్మూలన సాధ్యమవుతుందని కమిషనర్ చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా తడి, పొడి చెత్త వేరు వేరు చేయడంపై ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత రిసోర్స్ పర్సన్‌లదేనని ఆయన సూచించారు. పట్టణ పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎంసి శాంతి కుమార్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాల వెలుగు పాఠశాలకు వంట గిన్నెలు వితరణ



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) – లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు లయన్ మెంబర్ బేతంచర్ల వెంకటేశ్వరావు స్నేహితుడు మురుమళ్ళ నాగేశ్వరావు సహకారంతో బాలవెలుగు పాఠశాల విద్యార్థుల కోసం రూ 10 వేలు విలువ గల 2 వంటగిన్నెలు బుధవారం వితరణగా అందజేశారు. వంట గిన్నెలు లేవని గ్రహించిన దాతలు లయన్స్ క్లబ్ ద్వారా బాలవెలుగు స్కూలుకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి మొత్తంశెట్టి నాగేశ్వరావు, బేతంచర్ల వెంకటేశ్వరరావు, దాత మురుముళ్లను నాగేశ్వరావు, డిసి డాక్టర్ సమ్మయ్య, సెక్రటరీ శ్రీనివాసరావు, సభ్యులు సిహెచ్ రాంబాబు, రవి, బాలవెలుగు స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# జనతా ఫౌండేషన్ చే వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ మండలపరిధిలోని బంగారు జాల గ్రామంలో జనతా ఫౌండేషన్ సహకారంతో వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేసారు. జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జీఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తీవ్రమైన చలికాలంలో ఇబ్బందులు పడుతున్నవారి పరిస్థితిని చూసి చలించి వారికి ఆసరాగా నిలిచిన జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర లక్ష్మీ జనతా ఫౌండేషన్ ద్వారా తనకున్నంతలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థినిలకు అంతరించి పోతున్న సంస్కృతి సంప్రదాయా కోలాటం నృత్యము,ఉచిత శిక్షణ ,విద్య, వైద్యానికి ఇబ్బందులు పడుతున్న కష్టకాలంలో తనకున్నంతలో స్పందిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యతతో పేదవారిపట్ల మానవత వ్యక్తిత్వంతో సహాయపడాలని లక్ష్యంతో ముందడుగు వేస్తు సమాజ సేవ చేస్తున్నటువంటి బేర లక్ష్మీ ధన్యవాదాలు తెలియజేసారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనత ఫౌండేషన్ సభ్యులు నజియా, లావణ్య, మల్లేష్, శెట్టిపల్లి సర్పంచ్ కొర్స వీరబాబు , సోడే మధు, బంగారు జాలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి

**కుటుంబాన్ని ఓదార్చిన సర్పంచ్ పగడాల రమాదేవి..**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల కేంద్రంలో గుండెపోటుతో బుధవారం మరణించిన శీలం కృష్ణవేణి భౌతిక కాయాన్ని స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు ఈ క్రమంలోనే కుటుంబ సభ్యులు ధైర్యం కోల్పోకుండా ఉండాలని మనోధైర్యాన్ని నింపారు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కలిగించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చిన వారిలో జనసేన మండల అధ్యక్షుడు షేక్ రహీం, వార్డు సభ్యురాలు దాస రోజు సరిత, తదితరులు ఉన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్) – జిల్లాలోని యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్) రెడింగ్టన్ ఫౌండేషన్ సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ సపోర్ట్ కార్యక్రమాన్ని బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో లాజిస్టిక్స్ రంగంలో లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్, రెడింగ్టన్ ఫౌండేషన్ సంస్థల ద్వారా రియల్‌టైమ్ ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్, సప్లై చైన్ అసోసియేట్, ఎగుమతి, దిగుమతి ఎగ్జిక్యూటివ్ కోర్సులలో పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు వసతి, భోజన సౌకర్యాలతో పాటు 100 శాతం ప్లేస్‌మెంట్ సపోర్ట్ కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం నెలకు సుమారు రూ.13,000 నుండి రూ.18,000 వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నందున, జిల్లాలోని పేద కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఇది ఒక గొప్ప అవకాశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి మొత్తం 51 మంది యువతీ, యువకులు హాజరయ్యారు. వారికి కౌన్సెలింగ్ మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించగా, శిక్షణ విధానం, ఉద్యోగ స్వరూపం (జాబ్ ప్రొఫైల్) వివరాలను ఎల్ఎస్ సి సెంటర్ హెడ్ మధురాణి, మేనేజర్ మౌనిక వివరించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా 6 మంది రియల్‌టైమ్ ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్, 13 మంది సప్లై చైన్ అసోసియేట్, 10 మంది ఎగుమతి%–%దిగుమతి ఎగ్జిక్యూటివ్ కోర్సులకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ విద్యా చందన, ఏపిఎం వెంకయ్య, ఈడిఎం సైదేశ్, సి.హెచ్. నాగ నంద్ (బీసీ కార్పొరేషన్) తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి అనూహ్య స్పందన..

**కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్, కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని పాల్వంచ మండలం ఉన్న అనుబోస్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్, కొల్లి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బసవతారక ఇండోర్ అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి అనూహ్యస్పందన లభించింది. పాల్వంచ పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ఈ నిర్ధారణ శిబిరానికి మహిళలు,పురుషులు హాజరయ్యారు. ఈనెల 23,24 తేదీల్లో నిర్వహించిన ఈ శిబిరాలకు 350 మంది మహిళలు 270 మంది పురుషులు మొత్తం 620 మంది పరీక్షలు చేయించుకోవడం జరిగింది. సుమారు ఈ జిల్లాలో 8 మండలాల నుండి మరియు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుక్కునూరు మండలం నుంచి సుమారు 30 మంది ఈ నిర్ధారణ శిబిరానికి హాజరై పరీక్షలలో పాల్గొన్నారు. వీరిలో 41 మందికి క్యాన్సర్ అనుమానిత నిర్ధారణ కేసులుగా గుర్తించి వారిని హైదరాబాద్ బసవతారక ఇండో అమెరికా హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగింది. ఈ క్యాంపులో మామోగ్రఫి, అల్ట్రా సౌండ్, డిజిటల్ ఎక్స్రే, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్ష తోపాటు తదితర పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండర్ గూడూరి సత్యనారాయణ, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి, అనుబోస్ కాలేజ్ చైర్మన్ తలసిల భరత్ కృష్ణ, బసవ తారక వైద్యులు రేణుక, ప్రవలిక, మన్విత, సిమ్రాన్, అబ్దుల్, ఏజీఎం లక్ష్మణ్, కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు,మతసామరస్యానికి ప్రతీక క్రిస్మస్ పండుగ

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – మత సామరస్యానికి, ఐక్యత కు ప్రతీకగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్టమస్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా పాల్వంచ ఆరోగ్య మాతా చర్చ్ విచారణ గురువు ఫాదర్ విజయరావు ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ పంపిణీ చేశారు. పాతపాల్వంచలోని కొత్వాల స్వగృహానికి ఫాదర్ విజయరావు వెళ్లి కేక్ ను అందచేశారు. ఈ సందర్భంగా కొత్వాల కేక్ కట్ చేసి, ఫాదర్ ను శాలువా తో సన్మానించారు. క్రైస్తవ సోదరులకు కొత్వాల క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, సహనం, కరుణ, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం అందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మాతా చర్చ్ కమిటీ సభ్యులు గుర్రం వెంకటరత్నం, ప్రకాష్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, గంధం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలకేంద్రంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ దాస్, జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు ఎల్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పద్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూల చంద్రరావు, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు జిల్లా కమిషన్ రాష్ట్ర కమిషన్ జాతీయ కమిషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవులతోనే మానవాళి సుభిక్షం...

**అడవుల సంరక్షణ- అగ్ని ప్రమాదాలపై అవగాహన.**

**చంద్రుగొండ రేంజర్ చాట్ల ఎల్లయ్య..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** అడవులు ఉంటేనే మానవాళి సుభిక్షంగా ఉంటారని చంద్రుగొండ రేంజర్ ఆఫీసర్ చాట్ల ఎల్లయ్య అన్నారు.మండల పరిధిలోని పెంట్లం పంచాయతీ గ్రామంలో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీ సంరక్షణ, (అటవి మంటలు) అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ పాల్గొని మాట్లాడుతూ అడవులను పరిరక్షించుకోవడం వలన మానవాళికి స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడి సకాలంలో వర్షాలు కురుస్తాయని, పంట కాల ముగిసిన తర్వాత రైతులు తమ పొలాల్లో వరి పత్తి వ్యర్థాలకు నిప్పు పెట్టవద్దని, వరి వ్యర్థాలను కుల్లబెట్టుకోవడం వలన, ఎరువుగా మారి భూసారం పెరిగి అధిక దిగుబడి వస్తుందని, అడవులను నరకడం, నిప్పు పెట్టడం వల్ల వన్యప్రాణులు, మొక్కలకు హాని కలుగుతుందన్నారు. అనంతరం వన సంరక్షణ సమితి మండల అధ్యక్షులు చెదురుపల్లి రాములు మాట్లాడుతూ అడవుల వలన వాతావరణ సమతుల్యం గా ఉంటుందని, అడవులను సంరక్షించుకుంటూనే, ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు, అన్నపురెడ్డిపల్లి వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గత సీజన్లో రూ 50 లక్షలు , ఈ సంవత్సరం సుమారు రూ 1కోటి మన సంరక్షణ సమితికి ఆర్థిక అభివృద్ధి జరిగిందని, అడవులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం శివ, ఉప సర్పంచ్ తేజావత్ వస్త్రం, వార్డు సభ్యులు కురసం అర్జున్, సెక్షన్ ఆఫీసర్ ఎస్ఎల్ అమరేందర్ సింగ్, బీట్ ఆఫీసర్ మాలవత్ రామకృష్ణ, తాటి ఆదినారాయణ, గ్రామ పెద్దలు భూపతి నరసింహారావు, చాప వీరస్వామి, బేస్ క్యాంప్ సిబ్బంది పోకల మురళీకృష్ణ, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# మొక్కు చెల్లించుకున్న కీసరి లాలు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని స్థానిక మర్కోడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుతారి రమాదేవి అత్యధిక మెజార్టీతో గెలిస్తే ముత్యాలమ్మ కు 30 కొబ్బరికాయలు కొడతానని కీసరి లాలు మొక్కుకున్నారు.ఈ మేరకు మొక్కుకున్న మొక్కుని ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి గెలవగానే బుధవారం కీసరి లాలు కావేరి దంపతులు వారి గ్రామంలోని ముత్యాలమ్మ గుడి దగ్గర వెళ్లి కొబ్బరికాయలు కొట్టి ఆ దేవాతీ దేవుడు కృపకు మొక్కు చెల్లించుకున్నారు.

# 'మీ డబ్బు–మీ హక్కు'ను సద్వినియోగం చేసుకోవాలి





**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్) –** వివిధ కారణాల వల్ల సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోకుండా మిగిలిపోయిన ఆర్థికపరమైన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'మీ డబ్బు %–% మీ హక్కు' కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు విస్తృతంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో 'మీ డబ్బు %–% మీ హక్కు' కార్యక్రమంపై వివిధ బ్యాంకులు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో విస్తృతస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'మీ డబ్బు %–% మీ హక్కు' నినాదంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ప్రజలకు చెందవలసిన కానీ ఇప్పటివరకు క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, బీమా పాలసీల రాబడులు, ఇతర ఆర్థిక సంస్థల వద్ద నిలిచిపోయిన మొత్తాలను తిరిగి పొందేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అన్నారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న 'ఉద్గమ్' వెబ్‌సైట్ ద్వారా తెలుసుకుని, సంబంధిత బ్యాంకులను సంప్రదించడం ద్వారా సులభంగా క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో సుమారు రూ.46 కోట్ల మేర అన్‌క్లెయిమ్ డిపాజిట్లు ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ మొత్తాలు తిరిగి ప్రజలకు చేరితే వారి ఆర్థిక భద్రతకు, కుటుంబాల సంక్షేమానికి ఎంతో దోహదపడతాయన్నారు. ప్రజల్లో అవగాహన మరింత పెంచేందుకు ఏపీఎం పరిధిలోని సీసీలు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు గ్రామ స్థాయిలో ఇంటింటి ప్రచారం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులు, మహిళలు, నిరక్షరాస్యులు ఈ అవకాశాన్ని కోల్పోకుండా అవసరమైన సహాయం అందించాలని సూచించారు.అలాగే ప్రభుత్వ శాఖల్లో పేరుకుపోయిన అన్ని అన్‌క్లెయిమ్ డిపాజిట్లను డిసెంబర్ 31లోపు తప్పనిసరిగా క్లియర్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయకపోతే సంబంధిత శాఖాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. అన్ని శాఖలు తమ పరిధిలో ఉన్న అన్‌క్లెయిమ్ డిపాజిట్ల పూర్తి వివరాలను సమగ్ర నివేదికల రూపంలో జిల్లా పరిపాలనకు సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ బ్యాంకుల్లో ఉన్న అన్‌క్లెయిమ్ డిపాజిట్లను విజయవంతంగా క్లెయిమ్ చేసుకున్న కుంజ భద్రమ్మ, కందుల మనమ్మ, గొప్పన బాలమ్మ, మిట్టపల్లి అహల్య, తోట అపర్ణ, సిహెచ్. పాండురంగారావు తదితర లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అదేవిధంగా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖలు, బ్యాంకులకు సంబంధించిన అన్‌క్లెయిమ్ డిపాజిట్ల ఫారములు స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, అక్కడే దరఖాస్తుల పరిశీలన, మార్గదర్శనం అందించారు. ప్రజలకు అవసరమైన పత్రాలు, ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంక్ ఎల్డీఓ శ్రీనివాస్, ఎస్బీఐ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, నాబార్డ్ డీడీఎం సుజిత్ కుమార్, యూనియన్ బ్యాంక్ డీజీఎం హనుమంత్ రెడ్డి, డిజిపి రీజినల్ మేనేజర్ నాగరాజు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, వినియోగదారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి రావాలి

**జిల్లా క్రీడల అధికారి ఎం పరంధామ రెడ్డి**





**ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ములకలపల్లి మండలం కమలాపురం గ్రామంలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి ఒలింపిక్ జెండాను ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభావంతమైన క్రీడాకారులు ఉన్నారన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యతగా జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం ద్వారా గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించవచ్చని చెప్పారు. ఇలా చేస్తే జిల్లా స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వచ్చి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.కమలాపురం వంటి గ్రామంలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి సుమారు 200 మంది అథ్లెట్లు పాల్గొనడం ఎంతో సంతృప్తిని కలిగించిందని తెలిపారు. ఈ విధంగా గ్రామీణ క్రీడాకారులు మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్‌ను ఆయన అభినందించారు. అనంతరం విజేతలకు అంతర్జాతీయ క్రీడాకారుడు అన్నం వెంకటేశ్వర్లు మెడల్స్ అందజేశారు. కమలాపురం గ్రామ సర్పంచ్ వగ్గల రాధా, ఉపసర్పంచ్ చిటికె లక్ష్మీ, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహేందర్, జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర పర్యవేక్షణలో పీడీ శ్వేత, అథ్లెటిక్స్ కోచ్‌లు నాగరాజు, ఎర్రయ్య,ఎండ్ అక్బర్,రాణి, కోటి తదితరులు పాల్గొన్నారు.

# మరనాత చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించు మరనాత (కమలాకర్) చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ లంకపల్లి వీరభద్రం పాల్గొని ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పేదలకు బట్టలు పంపిణీ చేశారు. మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీ ప్రెసిడెంట్ పాస్టర్ గుగులోతు రామచందర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో తాసిల్దార్ పాల్గొని, క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పాస్టర్, వైస్ ప్రెసిడెంట్ ఉండం నరేష్, జాయింట్ సెక్రటరీ ఎం మార్కు, సభ్యులు బి అబ్రహం, సలహాదారులు ఎం దావీదు, సిస్టర్స్ తారాబాయి, స్వతంత్ర, మరియమ్మ, సోనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైన చర్చిలు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** క్రిస్మస్ వేడుకలకు టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో చర్చిలు ముస్తాబయ్యాయి. విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. మండలంలోని సులానగర్ ఆర్ సిఎం, సిఎస్ ఐ, టేకులపల్లి, బోడు, గోల్యాతండా, బేతంపూడి స్టేజి, ముత్యాలంపాడు, సంపత్ నగర్, తడికలపూడి, పెత్రంచెలక స్టేజి గ్రామాల్లోని చర్చిలను క్రైస్తవులు అందంగా తీర్చి దిద్దారు. బుధవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్ధనలు చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.



# ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఐబీఎం స్కిల్ బిల్డ్

## -ఏ ఐ ఫండమెంటల్స్ ఐదు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా ముగింపు

## -సాంకేతికతతో భవిష్యత్‌కు సిద్ధం









ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్

ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఐబీఎం స్కిల్ బిల్డ్ – ఏ ఐ ఫండమెంటల్స్ ఐదు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా ముగింపుఖమ్మం రూరల్ మండలంలోని పెద్దతండాలో గల ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐబీఎం స్కిల్ బిల్డ్ – ఏ ఐ ఫండమెంటల్స్ ఐదు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ నేటి వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానంతోనే పరిమితం కాకుండా, పరిశ్రమలకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలను కూడా అలవరుచుకోవడం అత్యంత అవసరమని, ఈ ఐదు రోజుల వర్క్‌షాప్ ద్వారా విద్యార్థినులు కృత్రిమ మేధస్సు యొక్క ప్రాథమిక సూత్రాలను మాత్రమే కాకుండా, సమర్థవంతమైన కమ్యూనికేషన్, సమస్యలను విశ్లేషించి సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, స్వీయ పరిచయం మరియు ప్రొఫెషనల్ రిజ్యూమ్ తయారీ వంటి కీలక జీవన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకున్నారని ఇవి నేటి ఉద్యోగ మార్కెట్‌లో అత్యంత అవసరమైన నైపుణ్యాలని, మా కళాశాల విద్యార్థినులు గ్లోబల్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా సిద్ధమవ్వాలన్నదే మా లక్ష్యమని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మ్యాజిక్ బస్ సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విస్తృత నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం మరియు ముఖ్యంగా సహ విద్యార్థులు మరియు వృత్తి నిపుణులతో సమర్థవంతమైన కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం మరియు నిర్ణయాలు తీసుకునే విధానాలు, స్వీయ పరిచయం మరియు రిజ్యూమ్ తయారీ వంటి కీలక సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారని , అదేవిధంగా కృత్రిమ మేధస్సు పై ప్రాథమిక సూత్రాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అలాగే చాట్ జిపిటి వంటి ఆధునిక ఏఐ టూల్స్‌ను ఉపయోగించి వర్క్‌ఫ్లో ఆప్టిమైజేషన్, టాస్క్ ఆటోమేషన్‌ను ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో ప్రాక్టికల్ శిక్షణ అందించారని, మరియు పాల్గొన్న విద్యార్థులకు ఐబీఎం సంస్థ నుండి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందని, మొత్తం 820 మంది విద్యార్థులు ఈ వర్క్ షాప్ ద్వారా ప్రయోజనం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ కు ప్రోగ్రాం మేనేజర్ సాయి రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థినులు నేటి ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణమైన సాంకేతిక మరియు సాఫ్ట్ నైపుణ్యాలను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని, ఈ వర్క్‌షాప్‌లో సమర్థవంతమైన కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం మరియు నిర్ణయాలు తీసుకునే విధానాలు, స్వీయ పరిచయం, ప్రొఫెషనల్ రిజ్యూమ్ తయారీ వంటి నైపుణ్యాలు విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, ఇవి ఇంటర్వ్యూల్లో తమ ప్రతిభను సమర్థవంతంగా వ్యక్తపరచేందుకు ఎంతో ఉపయోగకరంగా మారుతాయని, ఈ వర్క్‌షాప్ విద్యార్థినులలో డిజిటల్ లిటరసీ, లాజికల్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్, సమస్యలను విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించింది. పరిశ్రమలకు అవసరమైన ఇండస్ట్రీ-రెడీ స్కిల్స్‌ను అలవరుచుకోవడం ద్వారా, విద్యార్థినులు భవిష్యత్ ఉద్యోగ అవకాశాల్లో ముందంజలో నిలిచే స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ నేటి విద్యా విధానం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో సమన్వయంగా ఉండాలని, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థులలో విశ్లేషణాత్మక ఆలోచన, డిజిటల్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని పెంపొందించి, భవిష్యత్ కెరీర్‌కు బలమైన పునాదిని అందిస్తాయని తెలిపారు. మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ట్రైనర్లు రమేష్, గౌతమి, లక్ష్మీ ప్రసన్న, నాదియా నాజ్ విద్యార్థులకు సిద్ధాంతంతో పాటు ప్రాక్టికల్ అవగాహనను అందించారు. కృత్రిమ మేధస్సు ప్రాథమిక అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించి, చాట్ జిపిటి వంటి ఆధునిక ఏఐ టూల్స్‌పై హ్యాండ్స్-ఆన్ శిక్షణ అందించారు. అలాగే కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాలను అభివృద్ధి చేసేలా ఇంటరాక్టివ్ సెషన్లు, రియల్-వరల్డ్ ఉదాహరణలు, కార్యకలాపాల ద్వారా విద్యార్థులను చురుకుగా పాల్గొనేలా చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన విభాగాధిపతులు, అధ్యాపకులు, అలాగే బీటెక్ మరియు బిసిఏ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన బొట్ల సాగర్

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (USFI) తెలంగాణ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలు హనుమకొండలో జరిగాయి ఈ యొక్క సమావేశాల్లో నూతనంగా రాష్ట్ర కమిటీకి సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984 సంవత్సరంలో రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో (USFI)గా ఏర్పడి అనంతరం జాతీయస్థాయిలో (USFI) విస్తృత పరచబడి అనేక మంది విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తుంది ముఖ్యంగా హాస్టల్ సమస్యలపై టెక్నికల్ విద్యార్థుల సమస్యలపై మరియు యూనివర్సిటీ సమస్యలపై ఉద్యమిస్తుంది శాస్త్రీయ విద్యా విధానం అమలుపరచాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రైవేటు యూనివర్సిటీ దోపిడీని అరికట్టాలని పోరాటాలు చేస్తున్నటువంటి సంఘం కామన్ వివక్షత లేని విద్యా విధానం కావాలని కె.జి నుండి పి.జి వరకు ఉచిత నిర్బంధ విద్య కావాలని పోరాడుతుంది భవిష్యత్తు జిల్లా యూనివర్సిటీని ఏర్పాటుకు పోరాటాలు ఉంటాయని ఆయన అన్నారు.

# ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి: భట్టి విక్రమార్క

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన రెవెన్యూ ఉద్యోగుల నూతన కార్యవర్గం



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...

రెవెన్యూ సేవల్లో నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ ఉద్యోగులకు సూచించారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా యూనిట్‌తో పాటు ఖమ్మం, కల్లూరు డివిజన్లు, కలెక్టరేట్ యూనిట్ల నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం ఉప ముఖ్య మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో రెవెన్యూ యంత్రాంగం కీలక పాత్ర పోషించాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి బి.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్, కోశాధికారి క్రాంతి కుమార్, గౌరవ అధ్యక్షులు రవీందర్, ముజాహిద్, సాయి నరేష్, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు సీహెచ్. సురేష్, కార్యదర్శి ఎం. శ్రీనివాస్, కల్లూరు డివిజన్ అధ్యక్షులు టి. కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి డి. కరుణశ్రీ, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు పి. రాజేష్, కార్య దర్శి బి. రవి తదితర రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం, సూర్య రూరల్ న్యూస్



ఖమ్మం జిల్లా లోని క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, త్యాగం, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, మానవాళి అంతా ఐక్యతతో, పరస్పర గౌరవంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పర్వదినం ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని ప్రార్థించారు. ఖమ్మం జిల్లా లో అన్ని మతాల మధ్య సౌహార్దం, సోదరభావం కొనసాగడం గర్వకారణమని పేర్కొన్నారు భూక్యా సురేష్ నాయక్. మతసామరస్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. క్రైస్తవ సోదరులు, సోదరీమణులు ఈ క్రిస్మస్‌ను సంతోషంగా, ఆధ్యాత్మికంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ మరోసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు..

# గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఆకస్మికంగా పర్యటించిన డిప్యూటీ సీఎం

-విద్యార్థినీలతో కలిసి భోజనం చేసిన డిప్యూటీ సీఎం, వసతి సౌకర్యాలు, బోధన నాణ్యత పై విద్యార్థులను ప్రశ్నించిన డిప్యూటీ సీఎం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్య, వైద్యం, సంక్షేమ రంగాలపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందుకుగాను ఈ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించేందుకు 40% డైట్ చార్జీలు సైతం పెంచింది, ప్రత్యేకంగా మెనూ రూపొందించింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం ఖమ్మం కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం ముగించుకొని మధిర నియోజకవర్గ పర్యటనకు వెళ్లే క్రమంలో ఆకస్మికంగా కొనిజర్ల మండలం తనికెళ్లలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో ఆకస్మికంగా పర్యటించారు. డిప్యూటీ సీఎం కాన్వాయ్ ఒకసారి గా గురుకుల వసతి గృహం వైపు తిరిగింది. డిప్యూటీ సీఎం నేరుగా గురుకుల వసతి గృహంలోకి వెళ్లి మొదట భవనాన్ని పరిశీలించారు, తదుపరి విద్యార్థులు, ప్రిన్సిపల్ తో మాట్లాడారు. విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది, మెనూ చార్ట్ ఎక్కడ, మెనూ పాటిస్తున్నారా? లంచ్ టైం ఎన్ని గంటలకు? ఈరోజు మెనూ ఏంటి? ఈ కళాశాలలో చదువుకొని బయటికి వెళ్లిన విద్యార్థినీలు ఏఏ రంగాల్లో స్థిరపడ్డారు తదితర సమాచారం సేకరిస్తున్నారా? లేదా? వంటి వివరాలను ప్రిన్సిపల్ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి డైనింగ్ రూమ్ లోకి వెళ్లి వంట పాత్రలను తనిఖీ చేశారు. ఆ తర్వాత విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. భోజనం సమయంలో విద్యార్థినీలు ఏఏ ప్రాంతాల నుంచి వచ్చారు, స్థానికంగా విద్యాబోధన ఎలా ఉంది, రోజు మెనూ పాటిస్తున్నారా లేదా అనే ప్రశ్నలు వేసి సమాచారం అడిగి తెలుసుకున్నారు. భోజనాల తదుపరి లైబ్రరీ నీ సందర్శించారు. గ్రూప్ వన్, గ్రూప్ టు వంటి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారా? పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ లైబ్రరీలో





ఉందా లేదా? అడిగి తెలుసుకున్నారు. దోమలు రాకుండా సువాసనలు వెదజల్లే అగరవత్తులను విద్యార్థినిలు తయారు చేస్తున్న విధానాన్ని డిప్యూటీ సీఎం పరిశీలించారు. పిల్లలు తయారు చేసే అగరవత్తులను బ్రాండింగ్ చేసి మార్కెట్లో విక్రయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ ను ఆదేశించారు. విద్యార్థుల హెల్త్ కార్డులు ఉన్నాయా? లేదా? అని ప్రశ్నించగా విద్యార్థుల హెల్త్ యాప్ ను స్థానిక ప్రిన్సిపల్ డిప్యూటీ సీఎం కు వివరించారు. చివర్లో విద్యార్థినీలు తాము వేసిన పెయింటింగ్ ను డిప్యూటీ సీఎంకు బహుకరించారు, ఆ తర్వాత డిప్యూటీ సీఎం గురుకులంలో మొక్కలు నాటారు. ఎటువంటి సమాచారం లేకుండా అకస్మాత్తుగా గురుకులంలో పర్యటించడంపై సర్వత్ర ఆసక్తి నెలకుంది.

# ఆర్ ఐ ప్రసాద్‌ను సన్మానించిన సిపిఐ నేతలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ స్టేట్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఖమ్మం రూరల్ ఆర్ ఐ ప్రసాదును ఏదులాపురం మున్సిపాలిటీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఈ మేరకు ఆయనను రెవెన్యూ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు దండి రంగారావు, దండి రమేష్, దండి రవి, ఏఐవైఎఫ్ నాయకులు మిరియాల నరుణ్ తేజ్, పొన్నం ఉమేష్, చింతల ఉదయ్, చింతల బన్నీ, సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ కిడ్స్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల సెయింట్ జోసెఫ్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కేక్ కట్ చేసి చిన్నారులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అలాగే క్రిస్మస్ తాతయ్య వేషంలో అలరించారు. అంతేకాకుండా చిన్నారులు చేసిన నృత్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ఘనంగా ఎం.సి.ఏ. స్వాగత వేడుకలు








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ మొదటి సంవత్సర విద్యార్థుల స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలో నిర్వహిించిన వేడుకలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఎం.సి.ఏ. విద్యార్థులు ఇంజనీరింగ్ కు దీటుగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని, ఐదు సంవత్సరాలలోనే విధ్యను పూర్తిచేయడం ద్వారా జీవితంలో త్వరగా స్థిరపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆశించారు. విద్యార్థులు డిగ్రీ అర్హతతో విడుదలయ్యే పోటీ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలను సైతం అందిపుచ్చుకోగలరని ఆశాభావం వ్యక్తం చేసారు.తమ కళాశాలలోని పి.జి. కోర్సులైన ఎం.బి.ఏ., ఎం.సి.ఏ., ఎం.టెక్. లను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. బి.టెక్. కు అందించినట్లు కోడింగ్, ఆప్టిట్యూడ్ వంటి కోర్సులపై ప్రత్యేకంగా శిక్షణను ఇప్పించి అటు ప్రభుత్వ, ప్రైవేట్, సాఫ్ట్ వేర్ కంపెనీల ప్రవేశపరీక్షలకు సిద్ధం చేస్తున్నట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఇన్ఫోసిస్, కాగ్నిజంట్ వంటి దిగ్గజ కంపెనీలకు సైతం తమ విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు.

బి.టెక్.తో పాటు రెండు సంవత్సరాలుగా తమ పి.జి. కోర్సులను అటానమస్ హోదాలో నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు, ఇంటర్న్ షిప్స్, వర్క్ షాప్స్ ను ప్రత్యేకంగా నిర్వహించుకునేందుకు అవకాశం కలిగిందని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. "ప్రతిబింబ్" పేరుతో నిర్వహించిన స్వాగత వేడుకలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, ఎం.సి.ఏ., విభాగ అధిపతి యస్. నాగమణి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన పణితి సైదులు



**వైరా సూర్య ఆర్సి ః-**
వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి ఏడవ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పిఎస్ కన్స్ట్రక్షన్ మరియు పిఎస్ సోలార్ సిస్టం నిర్వాకుడు పనితి సైదులు సుమారు 80 మంది కార్మికులకు క్రిస్మస్ పండగ సందర్భంగా దుస్తులు అందజేశారు.

ఈ సందర్భంగా పణితి సైదులు మాట్లాడుతూ యేసు చూపిన మార్గంలో శాంతి నెలకుందని ఆయన అన్నారు. ప్రభువు చల్లని దీవెనలతో పదిమందికి సాయం చేసే శక్తి ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఎంతోమందికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# జీవాలకు నట్టల నివారణ మందు తాగించాలి

**-పశువైద్యాధికారి డా.ఆర్.నీలకాంత్**





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మేకల,గొర్రెల పెంపకందారులు తమ జీవాలకు నట్టల నివారణ మందు తప్పక తాగించాలని కూసుమంచి మండల పశువైద్యాధికారి డా.ఆర్.నీలకాంత్ తెలిపారు. మండలంలోని జక్కేపల్లి, పెరికసింగారం, జుజ్జుల్ రావుపేట గ్రామాలలో సిబ్బందితో కలిసి బుధవారం నట్టల నివారణ మందులను గొర్రెలకు తాగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారులు ప్రభుత్వం నుంచి అందించే ఉచిత టీకాలు,పశువులకు గాలి కుంటు వ్యాధినివారణ టీకాలు, గొర్రెల నట్టల నివారణ మందును క్రమం తప్పకుండా వేయించి,పశుసంపదను కాపాడుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో పాడి రైతులు తమను సంప్రదించాలని



తెలియజేశారు.కాగా 5707గొర్రెలకు, 969మేకలకు నట్టలనివారణ మందు తాగించడం జరిగిందని వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని డీవీఏహెచ్వో డాక్టర్ బోడెపూడి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.జుజ్జులరావుపేట గ్రామంలో నిర్వహించిన క్యాంపునకు గ్రామ సర్పంచ్ దాట్ల సతీష్ పాల్గొని పెంపకందారులు కార్య్ర కమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కె.స్వరూప (జేవీవో), మల్లాయిగూడెం జీఎంసీ బీ భాస్కర్ రెడ్డి,పాలేరు ఎల్ఎస్ఏ పీ.శ్రీనివాసరావు,ఓఎస్ ఏ.స్వరూప,ఈశ్వరమాదారం ఎల్ఎస్ఏ ఎండీ హమీద్ పాషా,నాయకన్ గూడెం జీఎంసీ కే.లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సమత సూపర్ జెమ్స్ స్కూల్ నందు సెమీ క్రిస్మస్ వేడుకలు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



మండల కేంద్రంలో గల సమత సూపర్ జెమ్స్ స్కూల్ నందు బుదవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు కలిసి ఘనంగా జరుపుకున్నారు.వేడుక సందర్భంగా పశు వుల పాక శాంతా క్లాజ్ వేషధారణలతో అలరించారు.పిల్లలకు స్వీట్స్ మరియు గిఫ్ట్స్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కొనతం ఉమాశంకర్ క్రిస్మస్ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం సూర్య**

**ఎడ్యుకేషన్ న్యూస్**







శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశా లలో ముందస్తు క్రిస్మస్ వేడుక లు అట్టహాసంగా జరిగాయి. స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ విద్యార్థులకు ఏసుక్రీస్తు జన్మదిన ప్రాము ఖ్యతను, శాంతి సందే శాన్ని తెలియజేశారు. చిన్నారు లు శాంతాక్లాజ్, దేవదూతల వేషధారణలతో అందరినీ ఆక ట్టుకున్నారు.పాధ్యాయులు, విద్యా ర్థులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు పంచుకు న్నారు. ఆర్ ఐ కామరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సమిష్టి కృషి - సర్పంచ్ సలీమున్నిసా బేగం





**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామ నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధి దిశగా ముందడుగు వేసింది. బుధవారం గ్రామ నూతన సర్పంచ్ సలీమున్నిసా బేగం, ఉప సర్పంచ్ పెద్దపొంగు రమాదేవిలు ముదిగొండ మండల తహసీల్దార్ సునీతా ఎలిజబెత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి పూలబొకేను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ, గ్రామస్తులు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, అధికారుల సమన్వయంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు.
క్షేత్రస్థాయి పర్యటన అనంతరం సర్పంచ్ సలీమున్నిసా బేగం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. హరితహారం నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం, సంరక్షణపై వివరాలు తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్‌లను పరిశీలించి అక్కడి వసతులపై అధికారులతో చర్చించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలోని మురుగు కాలువలను (సైడ్ డ్రైన్లు) స్వయంగా పర్యవేక్షించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక వసతులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు గౌడ్, పార్టీ నాయకులు ఖాసీం బాబు, నానబాల కిరణ్ బాబు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**కల్లూరు డిసెంబర్24 (సూర్య న్యూస్):**





మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామంలో విద్యానగర్ కాలనీలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు ద్వారా బీరవల్లి రఘు (మాజీ ఎంపీపీ), కోట పుల్లయ్య ఆధ్వర్యంలో 57 రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి రఘు మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేసే కార్యక్రమాలకు అభినందనీయం. ఉన్నత చదువులు చదువుకునే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించటమే కాకుండా, వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం ఇలాంటి సమాజ సేవా చేయాలంటే గొప్ప వ్యక్తిత్వం, గొప్ప మనస్సు ఉండాలి అన్నారు. ఇంతమంచి కార్యక్రమలు మా గ్రామంలో చేస్తున్నందుకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి, ధాతలకు, ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు కి గ్రామ ప్రజల తరుపున బీరవల్లి రఘు, శ్రీను ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, మర్రెల వెంకటేశ్వర్లు, చెవుల నరేష్, కోట పుల్లయ్య, మల్లేశ్వరావు,తదితరులు, పాల్గొన్నారు.

# భగీరథ పైపు లీకు పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 24 :**

మండలంలోని చెన్నూరులో గల ప్రధాన సెంటర్లో గ్రామ ప్రముఖ ఆర్ యం పి ప్రైవేటు హాస్పటల్ ఎదురుగా మిషన్ భగీరథ పైపు పగిలి సుమారుగా వారం రోజులు అవుతున్న ఈ క్షణం వరకు పట్టించుకున్న నాదుడే లేకపోయే ఇట్టి విషయాన్ని మిషన్ భగీరథ వారి దృష్టికి తీసుకుపోయినా కూడా ఫలితం మాత్రం శూన్యమే దీనికి బదులుగా త్రాగునీరు వృధాగా పోతున్నాయి దీంతో అక్కడ లీకు వలస అంతా బురదమయం అయిపోయింది గత వారం నుండి మిషన్ భగీరథ తాగునీరు లీకు అయి పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గమనించలేకపోయారు సత్వరమే పైపు పగిలిన చోట మరమ్మత్తులు చేసి అక్కడ ప్రజలుకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మధిర, సూర్య మేజర్ న్యూస్:

శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ నందు బుధవారం సెక్రటరీ %డ% కరస్పాం డెంట్ బి.అంజన బాబు అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాస్టర్ టైటాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు క్రిస్మస్ పండుగ గురించి వివరించారు.లోక కళ్యాణం నిమిత్తం యేసుక్రీస్తు మనుష్య కుమారునిగా కన్యక మరియ గర్భం నందు ఈ లోకంలో జన్మించారని తెలిపారు.

క్రిస్మస్ అనేది ప్రేమ, శాంతి, మానవత్వానికి ప్రతీకగా నిలిచే పండుగ అని, యేసుక్రీస్తు బోధనలు సమాజానికి ఆదర్శమని అన్నారు.సెక్రెటరీ , కరస్పాండెంట్,బి. అంజన బాబు మాట్లాడుతూ, "శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ప్రతి పండుగ యొక్క విశిష్టత గురించి విద్యార్థు లు తెలుసుకోవాలని ఇలాంటి కార్యక్రమాలు జరుపుకుంటామన్నారు తదనంతరం క్రిస్మస్ కేక్ కటింగ్ తో వేడుక మరింత ఉత్సాహభరితంగా సాగింది.విద్యార్థుల



అందమైన నృత్యాలు, పాటలు, క్రిస్టమస్ సందేశాలు అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చందు గారు, వైస్ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు , బోధన సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు





ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

ఖమ్మం నగరంలోని వీడీఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం క్రిస్మస్ చెట్లు, రంగురంగుల నక్షత్రాలతో పండుగ శోభను సంతరిం చుకుంది.క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని విద్యార్థులు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను చాటుతూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన శాంతి సందేశాత్మక నృత్యాలు, క్రిస్మస్ కీర్తనలు (%ఝుతీశశ్రీ రాశీఅస్త్రం%) పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంటా క్లాజ్ వేషధారణలో అలరించిన విద్యార్థులు అందరినీ మురిపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ గారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ"క్రిస్మస్ పండుగ మానవాళికి ప్రేమ, శాంతి మరియు సహనం అనే గొప్ప విలువలను నేర్పుతుంది. ఇతరులకు సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం ఉందని ఈ పండుగ చాటిచెబుతోంది. విద్యార్థులు చదువుతో పాటు ఇటువంటి సంప్రదాయ పండుగల విశిష్టతను తెలుసుకోవడం ఎంతో అవసరం." కార్యక్రమంలో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పండుగ సందర్భంగా విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేయడంతో వేడుకలు ముగిశాయి.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

–ఏసుప్రభు, మేరీమాత, దేవదూతల వేషధారణలో కనువిందు చేసిన చిన్నారులు

–కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య













ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పశువులపాక సెట్టింగ్ ఏర్పాటు చేసి ఏసుప్రభు రాకను దేవదూతలు తెలియజేసే సన్నివేశాలను చిన్నారులు ప్రదర్శించారు. ఏసుప్రభు, మేరీ మాత వేషధారణలో క్రీస్తు జనన వేడుకను సంబరంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పాఠశాల విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతని ప్పు కృష్ణ చైతన్య మాటా డుతూ యేసు ప్రభు జనన వేడుక లోకానికి పర్వదినం అని తెలి పారు. యేసు ప్రభు అందించిన బోధనలు కరుణా, శాంతి సమా ధానం అందరూ అలవర్చుకోవాలన్న సందేశాన్ని మనకు తెలియజేశారని తెలిపారు. తమ పాఠశాలలో అన్ని పర్వదినాల వేడుకలను నిర్వహించడం ద్వారా అన్ని మత ధర్మాల సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసం వీధిలైట్ల వితరణ

– భాగం సేవా ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ కరుణ



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

గ్రామ ప్రజల భద్రత, సౌకర్యాల కోసం భాగం సేవ ఫౌండేషన్ సేవా కార్యక్రమంలో భాగంగా ఆ ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ బుధవారం రూ. 10 వేల విలువ చేసే వీధిలైట్లను గోవిందాపురం(ఎ) సర్పంచ్ ఇస్రం కరుణకు వితరణగా అందించారు. గ్రామంలోని రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలకు విద్యుత్ దీపాలకు మరో రూ. 10 వేలు అందించారు. గ్రామంలో ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్ల కోసం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు కు భాగం రాకేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని బోనకల్లు, ఆళ్లపాడు, గోవిందాపురం ఎ గ్రామాలతో పాటు రానున్న రోజుల్లో తమ సేవా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గోవిందాపురం ఏ గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యమై వీధిలైట్లు వితరణ గావించిన భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ ను సర్పంచ్ ఇస్రం కరుణ మరియు గ్రామస్తుల అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగ సేవ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు భాగం రాధాకృష్ణ, భాగం రాకేష్ భాగం శ్రీను, భాగం పాపారావు,కావూరి జనార్దన్ రావు, కావూరి శంకర్రావు, ఇస్రం గోపి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ







పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..

పెనుబల్లి మండలం నీలాద్రిలో కొలువైయున్న నీలాద్రీశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట దయానంద్ ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శుక్రవారం నీలాద్రీశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఆలయ ఈవో ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతుల సహకారం తో నీలాద్రి ఆలయ కోనేటి పునః నిర్మాణం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నీలాద్రి అటవీ ప్రాంతం లో కోతులు మూగ జీవాలకు ఆహారం అందించారు. అలాగే శ్రీనివాసపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ... నీలాద్రీశ్వర ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, షేక్ కరిముల్లా, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, రాజబోయిన కోటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, మాచినేని రాజా చంద్రశేఖర్, గరిమళ్ల వెంకటేశ్వరరావు, దొంతు మాధవరావు, గాయం రమేష్, కావిటి శ్రీను,వీరన్న, భూక్యా ప్రసాద్, కొప్పుల రామరాజు, కొప్పుల వెంకటేశ్వరరావు, గోగినేని రమేష్, మేకతోటి కాంతయ్య, సునీల, మిట్టపల్లి నరేంద్ర, మిట్టపల్లి కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# 23.02 ఎకరాల ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని తక్షణం అప్పగించాల్సిందే

**–ఎం.పీ.జే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ డిమాండ్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎం.పీ.జే జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన అబ్దుల్ మజీద్ షోయబ్‌ను, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ – హెచ్ –2843) జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో జర్నలిస్టు నాయకులు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యను వినతి పత్రం ద్వారా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశంపై స్పందించిన అబ్దుల్ మజీద్ షోయబ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా గత ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన, 23.02 ఎకరాల (రెండు కుంటలు) భూమిని ఎలాంటి నిర్లక్ష్యం, కాలయాపన లేకుండా తక్షణమే జర్నలిస్టులకు అప్పగించాలని, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎం.పీ.జే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టేట్ పాలసీ పేరుతోనూ, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ కావాలనే కాలయాపన చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయంగా రావాల్సిన ఇళ్ల స్థలాల అప్పగింత జరిగే వరకు ఎం.పీ.జే జర్నలిస్టుల పోరాటానికి పరోక్ష ఉద్యమ రూపంలో సంపూర్ణ మద్దతు అందిస్తుందని, స్పష్టం చేశారు.అనంతరం టి.డబ్ల్యూ.జే.ఎఫ్ (హెచ్– 2843) జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ,సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ, సంవత్సరాల తరబడి ఇళ్ల స్థలాలను జాప్యం చేయడం శోచనీయమని తీవ్రంగా విమర్శించారు. ఇళ్ల స్థలాల విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులు, వారి కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక వేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ ఆధ్వర్యంలో



ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎం.పీ.జే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్, జర్నలిస్టుల డిమాండ్ పూర్తిగా న్యాయమైనదని, ఇళ్ల స్థలాల మంజూరుకు ఎం.పీ.జే సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నాయకులు కప్పల మధు, ఎం.పీ.జే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిమ్, జిల్లా కార్యదర్శి రజబ్ అలీ పాల్గొన్నారు.

# ఘనంగా నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు...





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ లో కరస్పాండెంట్ బోనగిరి నారాయణరావు. ప్రిన్సిపాల్ వనజ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడు కలు నిర్వహించినారు. ఈ సెమి క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపి ంచారు. చిన్నారులు దేవతల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా స్కూల్ కరెస్పాండంట్ నారాయణరావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే ఈ పండుగ సందర్భంగా క్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు ఏసుక్రీస్తు చూపిన బాటలో నడిచి, సర్వమానవాళి సుఖ సంతోషా లతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని–ఉపాధ్యా యులు, విద్యార్థిని–విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కిండల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ పరియంలో అనాధ పిల్లలకు దుస్తులు వితరణ



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామం బీసీ కాలనీ నందు కిండల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు వి అనుష మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా అనేక వెల్ఫేర్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పేద మరియు అనాధ పిల్లలకు పుస్తకాలు,బట్టలు పంపిణీ తదిరత కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు తమ కిండిల్ వెల్ఫేర్ సొసైటీ అందిస్తున్న సేవలను ఉపయోగించు కొని విద్యలో రాణించాలని అభిలాషించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో తమ సొసైటీ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కనకవల్లి, రమేష్ ,కృష్ణ రెడ్డి,వార్డు సభ్యులు కొవ్వాల స్వరూప,గుండ్ల సునీత, గ్రామస్తులు మల్లెల శ్రీనివాసరావు,మున్నంగి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదవికి రాజీనామా చేసి సర్పంచ్‌గా గెలుపు

**–తెట్టెలపాడు గ్రామంలో45 ఏళ్ల కమ్యూనిస్టు కంచుకోట ను తిరగరాసిన టిఆర్ఎస్ పార్టీ**



**తిరుమలాయపాలెం,సూర్య మేజర్ న్యూస్ :–**
తెట్టెలపాడు గ్రామానికి కొత్త ఆశ... దళిత సర్పంచ్ చిర్రా నర్సమ్మ (చిన్నారి) తిరుమలాయపాలెం మండలం పరిధిలోని తెట్టెలపాడు గ్రామానికి చెందిన ఆశా కార్యకర్తగా చేసిన చిర్రా నర్సమ్మ (చిన్నారి) సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గణ విజయం సాధించారు . తెట్టెలపాడు సర్పంచ్ ఎస్ సీ జనరల్ రిజర్వు కాగా ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీలో గెలిచారు. ఆ గ్రామంలో రెండో విడతలో ఎన్నికలు జరగగా ఆ ఎన్నికలలో నర్సమ్మకి 550 ఓట్లు మెజారిటీ సాధిచిది, తనపై నమ్మకం ఉంచి 45 సంవత్సరాల చరిత్రను తిరగరాసి తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిర్రా నరసమ్మ మాట్లాడుతూ, ఆశా వర్కర్‌గా గ్రామ ప్రజలందరికీ సేవ చేశానని,ఇప్పటినుండి సర్పంచిగా మరింత సేవ చేసే అవకాశం వచ్చిందని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో తన వృత్తికి రాజీనామా చేసి పూర్తిస్థాయిలో ప్రజాసేవకు అంకితమయ్యానని, గ్రామ ప్రజల శ్రేయస్సే తన క్షేమంగా భావించి, ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు . అనంతరం నర్సమ్మ విజయాన్ని ఆకాంక్షించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి, గ్రామాభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రజలతో మమేకమై పనిచేసే నర్సమ్మ లాంటి నాయకత్వం గ్రామానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. సర్పంచ్‌గా ఎన్నికైన నర్సమ్మ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా కృషి చేయాలని సూచించరు.

# "గోపా"ఏర్పాటులో మాజీ ఎమ్మెల్యే వంగా సుబ్బారావు కీలక పాత్ర

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




గోపా ( గౌడ్ ఆఫిషియల్స్ – ప్రొఫెషనల్స్ అసోసియేషన్) స్వర్ణోత్సవాల కార్యక్రమం ఈ నెల ది.26 న హైదరాబాదులో జరగనున్నాయి. ఈ సందర్భంగా 1975 వ సంవత్సరం ఆగష్టు 2 తేది సమయంలో మాజీ ఎమ్మెల్యే వంగా సుబ్బారావు గౌడ్ కీలక పాత్ర పోషించారు. ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో గౌడ్ పెద్దలను వివిధ వృత్తులలో ఉన్న గౌడ్ సామాజిక వర్గాలను ఎకం చేయడంలొ తనదైన శైలిలో కృషి చేసి గోపాకు తుది రూపు ఇచ్చారు. గోపా ఏర్పడిన ఆనాటి నుండి అనేక కార్యక్రమాలకు ప్రారంభించారు. గోపా వేదిక ఎర్పాటుతో వివిధ రంగాలలో ఉన్న గౌడ్ల ఐక్యతకు దోహద పడింది. మొదటి నుండి విద్యకు దూరంగా ఉన్న గౌడ్ సామాజిక బిడ్డలు చదువులలొ రాణించి అనేక ప్రభుత్వ ప్రయివేటు రంగాలలొ కొలువులు పొంది ఆర్దికంగా నిలదొక్కుకున్న తరుణం చూస్తె ఇది గోపా వలనే సామాజిక చైతన్యం కలిగింది.గోపా స్వర్ణోత్సవాల సందర్భంగా పెనుబల్లిలొ సుబ్బారావు గౌడ్ ని ఖమ్మం జిల్లా గోపా కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలొ ఖమ్మం జిల్లా గోపా అధ్యక్షలు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్, గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్, ఈసి మెంబర్లు గొల్లపల్లి రత్నం గౌడ్, బొమ్మకంటీ రామకృష్ణ గౌడ్, జిల్లా గౌడ్ సంఘం కార్యదర్శి వంగా సుభాష్ గౌడ్, గౌడ్ సేన అధ్యక్షులు వేముల నరసింహారావు సంధ్య రాణి పెనుబల్లి గౌడ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# లింగారం తండాలో ముమ్మురంగా పారిశుద్ధ పనులు.....





**కూసుమంచి సూర్య మేజన్ న్యూస్....**
మండలంలోని లింగారంతండ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ బానోత్ పుష్ప రవి ఆధ్వర్యంలో బుధ వారం గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. సోమవారం ప్రమాణస్వీకారం చేసిన సర్పంచి గ్రామంలో పారిశుద్ధ పనుల్లో భాగంగా గ్రామ శివారు గన్య తండ వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను రోడ్డు సైడ్ పారిశు ద్ధ పనులను చేపట్టారు. డోజర్ కూలీలతో అన్ని వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ వేణు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన **సయ్యద్ సాదిక్ అలి,** తండ్రి:మొహినుద్దీన్(లేట్), నివాసం:N.S.T.రోడ్, ఖమ్మం నగరం వారు **1)దావిడి రామారావు, 2)దావిడి నాగమణి, 3)మలీదు నాగేశ్వరరావు** మరియు **4)అత్మీర రామయ్య @ రామ్లు** లపై గౌరవనీయ మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జిగారి, ఖమ్మం న్యాయస్థానంలో O.S.No. 295 of 2025 గా దాఖలు చేసి ఉన్నారు.

ఈ దావా ద్వారా ఖమ్మం జాయింట్ సబ్-రిజిస్ట్రార్-II కార్యాలయములో నమోదు చేయబడిన కాచిరాజుగూడెం రెవిన్యూపరిధిలో డాక్యుమెంట్ నెం.1966/2010, 1965/2010,(తేది 31-05-2010) డాక్యుమెంట్ నెం. 3518/2011, (తేది 27-07-2011) మరియు డాక్యుమెంట్ నెం. 7450/2015, 7451/2015 (తేది 31-07-2015) లను అక్రమమైనవిగా, చెల్లనివిగా (Null & Void) నిర్ధారించమని కోర్టు నందు దావా వేసి ఉన్నారు మరియు అట్టి దావా పెండింగ్‌లో ఉన్నది.

కావున పై దావా పెండింగ్‌లో ఉన్న సమయంలో, పైన ఉదహరించిన డాక్యుమెంట్స్‌కి సంబంధించిన ఆస్తిపై ఎవరు అయినా కొనుగోలు, విక్రయం, బదలాయింపు, తాకట్టు, అప్పులు లేదా ఇతర లావాదేవీలు జరిపితే అవి పూర్తిగా స్వంత బాధ్యతపై జరిపినవిగా పరిగణించబడతాయి మరియు దావా తుది తీర్పుకు లోబడి ఉంటాయని ప్రజలకు తెలియచేయనైనది. ఇది ప్రజల సాధారణ సమాచారం మరియు ప్రయోజనార్థం జారి చేయబడిన గమనిక.

**(క్లయింట్ యొక్క కోరికపై ఈ ప్రకటన జారీ చేయనైనది)**

ఖమ్మం.
తేది : 24-12-2025.

దావాదారు తరపున న్యాయవాది

MIRIYALA SAIDESWARA RAO
ADVOCATE B.Com.,LL.B.,
District Court Complex,
KHAMMAM City & Dist.-507 002.
Mob: 8985189145, 8309806477

# 304 కేజీలు గంజాయి పట్టుకున్న దమ్మపేట పోలీసులు

-రూ 1కోటి 52 లక్షలు విలువ
- పోలీసుల అదుపులోనలుగురు వ్యక్తులు..
-రెండు వాహనాలను సీజ్..
-సీఐ, యస్ ఐ సాయి కిషోర్ రెడ్డి ని అభినందించిన పాల్వంచ డి యస్ పి







**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** మండలపరిధిలో అచ్యుతాపురం క్రాస్ రోడ్డు వద్ద రూ 1కోటి 52 లక్షల విలువ చేసే సుమారు 304 కేజీల నిషేధిత గంజాయిని దమ్మపేట పోలీసులు అతి చాకచక్యంతో గుర్తించి బుధవారం పట్టుకున్నారు. గంజాయిని తరలిస్తున్న నలుగురు వ్యక్తులను రెండు వాహనాలను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించేందుకు పాల్వంచ డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి నిర్వహిస్తున్నా వాహన తలిఖీలలో భాగంగా విశ్వాసనీయ సమాచారం మేరకు రాజమండ్రి వైపు నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న కంటైనర్ టిఎన్ 73 ఏడి 9515 , ఏర్టిగా కారు ఎంహెచ్14 ఈసీ 5834 నెంబర్లు గల వాహనాలు నకిలీ నెంబర్లను అమర్చుకొని వెళుతుండగా అనుమానం వచ్చిన పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించారు. పుష్ప సినిమా ఫక్కిలో కంటైనర్ వెనక భాగంలో కింద వైపు ప్రత్యేకమైన గదులను ఏర్పాటు చేసి సుమారు రూ 1కోటి 52 లక్షల విలువ చేసే 304 కేజీల గంజాయిని రెండు కేజీల బండిల్ చొప్పున ప్యాకింగ్ చేసుకొని తరలిస్తున్నట్లు గుర్తించారని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే ఇట్టి గంజాయిని ఒరిస్సా రాష్ట్రంలోని బానందులి గ్రామమునందు సాదు గురూజీ ఆర్వో చిత్రకొండ ఒరిస్సా వద్ద కొనుగోలు చేసి కారులో రాజమండ్రి వరకు తరలించి కంటైనర్ లో ప్రత్యేకమైన సీక్రెట్ ఛాంబర్ ను ఏర్పాటు చేసుకొని రాజమండ్రి నుండి అశ్వారావుపేట, సత్తుపల్లి, వి ఎం బంజర్, విజయవాడ మీదుగా గంజాయి స్మగ్లర్ విక్రమ్ వద్దకు తరలిస్తున్న తరలిస్తున్నట్లు పట్టుబడిన వ్యక్తులు విచారణలో తెలిపారని అన్నారు. నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపై, కొనుగోలు చేసిన వ్యక్తులపై, రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి రవాణాకు ఉపయోగించిన కంటైనర్ ను కారును ఐదు సెల్ ఫోన్ లను వారి వద్ద ఉన్న రూ 4500 లను స్వాధీనపరచుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దిశలోనే గంజాయి రవాణా కు సహకరించిన ఇంకో నలుగురు ఉన్నట్లు తెలిసింది. వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని డీఎస్పీ షేక్ అబ్దుల్ రహమాన్ తెలిపారు. ప్రస్తుతం గంజాయిని తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతపల్లికి చెందిన వంతల యములయ్య, తమిళనాడులోని ఓబులా పురం కు చెందిన అర్జున్, తమిళనాడులోని చిన్న ఓబులాపురం కు చెందిన షణ్ముగం, తమిళనాడు తిరువళ్లూరు కు చెందిన దివాకర్ లను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎంతో చాకచక్యంతో నిషేధిత గంజాయి ని తరలిస్తున్న వాహనాలను కనుగొని పట్టుకున్న అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి ని, స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డిని, దమ్మపేట పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ నేతృత్వంలో ఇప్పటికే దమ్మపేటలో మూడుసార్లు గంజాయిని పట్టుకోవడం జరిగిందని స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేసి అక్రమార్కులను పట్టుకోవడం జరుగుతుందన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో త్రివేణి













**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు పాఠశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి పాఠశాలలో అన్ని రకాల పండుగలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తద్వారా సోదర భావం పెరుగుతూ ఉంటుంది అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భగవంతుని నమ్ముట అన్నిటినీ సాధ్యం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఆటలు పాటలు నాటికల రూపంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ పండుగలు అంటే ఉత్సవాలు కాదని అందులో ఉండే సారాన్ని తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ 21 వేల ఆర్థిక సాయం



**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)-** లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు లయన్స్ క్లబ్ మెంబర్ బేతం చర్ల వెంకటేశ్వరావు స్నేహి తుడు మైలవరం నివాసి మురు మళ్ళ నాగేశ్వరావు, లయన్స్ క్లబ్ పెద్దలు, సభ్యుల సహకారంతో మూడు నెలలుగా అనారోగ్యంతో బాధ పడుతూ మంచానికే పరిమితమైన టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఏరియా లో నివసించే మండేపూడి నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు రూ 21 లను సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి మొత్తంశెట్టి నాగేశ్వరరావు, బేతంచర్ల వెంకటేశ్వరరావు, లయన్ భాగం రమేష్ , డిసి డాక్టర్ సమ్మయ్య, సెక్రటరీ శ్రీనివాసరావు,సభ్యులు సిహెచ్ రాంబాబు, మురుముళ్ల నాగేశ్వరావు, రవి , శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

**- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** పల్లెల అభివృద్ధికి నూతన సర్పంచులు ప్రజల ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిత్తశుద్ధితో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల నుండే చిరునోముల వరకు 3.4 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు, రాయన్నపేట నుండి కలకోట వరకు 3.75 కోట్ల వ్యయంతో వేయనున్న రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ముష్టికుంట్ల గ్రామంలో దశాబ్ద కారం తర్వాత కాంగ్రెస్ పార్టీ పక్షాన సర్పంచ్ గా పిల్లలమర్రి నాగేశ్వరరావు గెలవడం అభినందనీయమన్నారు. ప్రజల కోసం పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలు పలు సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను భట్టికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మాజీ ఎమ్మెల్యే కొండపాక కోటేశ్వరరావు పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, సర్పంచులు పిల్లలమర్రి నాగేశ్వరరావు కర్ణాటక రామకోటేశ్వరరావు, అనుమలు చంద్రకళ, ఇస్రం కరుణ పాల్గొన్నారు.

**భట్టి విక్రమార్కను కలిసిన గోవిందాపురం ఏ సర్పంచ్ కరుణ**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను గోవిందపురం ఏ సర్పంచ్ ఇస్రం కరుణ బుధవారం రాయన్నపేట గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సర్పంచిగా గెలుపొందిన కరుణను భట్టి విక్రమార్క అభినందించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆమె వినతి పత్రం అందించారు. ఆమె వెంట మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు, బాబు ఉన్నారు.



సూర్య
గురువారం 25 డిసెంబర్ 2025

# క్రీస్తు జయంతి సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు వంపిణీ





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

స్థానిక సెయింట్ జోసెఫ్ కో-కేథడ్రల్ చర్చ్ గుట్టల బజార్ విచారణ ఖమ్మం నందు ఏసుక్రీస్తు జయంతి ని పురస్కరించుకొని నిరుపేదల సహాయార్థమై సంఘస్తులు యొక్క సహకారముతో దాదాపుగా వందమంది పేదలకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను విచారణ గురువులు తలపనేని అంతోని ఆధ్వర్యంలో నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగినది . ఈ సందర్భంగా విచారణ గురువులు తలపనేని అంతోని ఫాదర్ మాట్లాడుతూ యేసు యొక్క జన్మము సమస్త మానవాళికి ఎంతో ఆనందదాయకమైనటువంటి విషయము . ఏసుక్రీస్తు వారు జీవించిన రోజులలో పేదల పక్షమనే ఉంటూ ఎన్నో అద్భుత కార్యములు మరియు స్వస్థతలు చేసి సమస్త ప్రజల యొక్క పాపాల పరిహారార్థమై వారి ప్రాణముల సైతం బలిగా సమర్పించి ఉన్నారు . ప్రేమ , దయా , కరుణ మాటల్లోనే కాకుండా తాను జీవించినంత కాలము అందరికీ చేసి చూపించి ఆదర్శప్రాయుడై ఉన్నాడు . ఈరోజు ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుక లో భాగంగా ఇలాంటి ఒక మంచి కార్యాన్ని సంఘస్తుల సహకారంతో చేయడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు . ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం కావటానికి ఆశీర్వదించిన దేవాది దేవునికి కృతజ్ఞతలు తెలిపారు . సహాయం పొందిన అర్హులైన నిరుపేదలు వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పూర్ ఫండ్ కమిటీ సభ్యులు మరియు చర్చి కమిటీ సభ్యులు సిస్టర్స్ , బ్రదర్స్ సంఘస్తులు పాల్గొన్నారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు

## -ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

## -జనవరి 18న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

## -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

ఖమ్మం : **సూర్య మేజర్ న్యూస్:**



భారతదేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందని ఎన్డీఏ ప్రభుత్వం ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. నిన్నటి వరకు స్వదేశ పౌరులపైనే మావోయిస్టుల పేరుతో యుద్ధం చేసిన బిజెపి ఇప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిని అరెస్టులు చేస్తుందని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో పగడాల మల్లేష్ -అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మతం, కులం పేరుతో దేశ ప్రజలను విభజిస్తూ రాముడి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ దేశాన్ని ఒక సంక్లిష్ట స్థితికి తీసుకెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థను బిజెపి విధానాలు తీవ్రంగా దెబ్బతీశాయని పెరుగుతున్న ఆర్థిక అంతరాలు దేశ భవిష్యత్తుకు పెనుముప్పుగా మారనున్నాయని ఆయన తెలిపారు. దేశ సంపదను ప్రైవేటు వ్యక్తులకు దోచిపెడుతున్న బిజెపి అర్బన్ నక్సల్స్ పేరుతో తనను ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేసి జైళ్లలో పెట్టాలని ప్రయత్నిస్తున్న క్రమంలోనే ఇన్నయ్య అరెస్టు జరిగిందన్నారు. ఇటువంటి అరెస్టులను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని కూనంనేని హెచ్చరించారు. బిజెపి అనుకూలురైన సంపన్న వర్గాల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల పట్ల కక్షపూరిత వైఖరిని అవలంభిస్తు ందన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాచరణతో ముందుకెళ్తామని కూనంనేని తెలిపారు. పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 26న వాడ వాడలా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఉత్సహపూరిత వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవాలను జరపడంతో పాటు శతాబ్ది ఉత్సవ సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలన్నారు. -జనవరి 18న ఖమ్మంలో జరిగే చారిత్రిక సభకు ఐదు లక్షల మంది హాజరుకానున్నారని కూనంనేని తెలిపారు. వందేళ్ల పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేసే రీతిలో ఊరూవాడ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామగ్రామానికి, ఇంటింటికి శతాబ్ది ఉత్సవ ముగింపు సమాచారాన్ని చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్ధ సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నారని దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిథ్యం వహిస్తూ అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ చారిత్రిక ఉత్సవ బాధ్యతను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీ స్వీకరించడం -అభినందనీయమని అదే రీతిలో ఏర్పాట్లు జరగాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హిందువుల పై దాడులు అరికట్టాలి

## :బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ కూసుమంచి మండల కేంద్రంలో బిజెపి జిల్లా నాయకులు,వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హిందూ సంఘాలతో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో దీపుచంద్ర దాస్ అనే హిందువును అత్యంత దారుణంగా పోలీస్ స్టేషన్ నుండి బయటకు తీసుకువచ్చి దాడి చేసి చంపి మృతదేహాన్ని నడిరోడ్డు పైన తగలబెట్టడం అమానుష చర్య అని తెలిపారు. హిందువులనే లక్ష్యంగా చేసుకొని ఒక వర్గం మత విశ్వేషాలను రెచ్చగొడుతూ అమాయకుల పై భౌతిక దాడులు చేస్తూ ప్రాణాలను తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులను అరికట్టి ప్రజా స్వామ్యాన్ని కాపాడేందుకు ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ వ్యక్తిగతంగా చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం దీపు చంద్రదాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్న మోహన్,కొండా మహిపాల్,బ్రహ్మం,చౌడవరపు రమేష్,అంతోటి వెంకన్న,అడపా శివ,గడ్డం వెంకటేశ్వర్లు, మందా చంద్ర శేఖర్ గౌడ్,అర్వపల్లి ఉపేందర్,సతీష్, వడ్డేంపూడి నరేష్,కోటి దామళ్ల, తాటికొండ రవి,మంద నాగులు,బుర్ర శ్రీను,ఉదయ్,పిట్టల వేణు,గుండా విజయ్ పాల్ రెడ్డి,తాహేర్ హుస్సేన్,అర్వపల్లి ఉపేందర్,సమ్మెట శ్రీను,చెన్నుబోయిన ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

# 53వ డివిజన్‌లో విషాదం

## - ఈతకి వెళ్లి ఇద్దరు బాలురు గల్లంతు

## -ఒకరి మృతదేహం లభ్యం



**ఖమ్మం (సూర్య బ్యూరో)**

ఖమ్మం నగరం లో 53 వ డివిజన్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సరదాగా ఈత కోసం వెళ్ళిన ఇద్దరు బాలురు గల్లంతు అయ్యారు. వీరిలో ఒకరి మృత దేహం లభ్యమయ్యింది. ఎస్.డి.ఆర్.ఎఫ్ ,గజ ఇతగాళ్ళు బృందాలతో మరో బాలుడి కొసం గాలింపు చర్యలు ఖమ్మం నగరం బి.ఆర్.ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం లో 53వ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీఅధ్యక్షులు చంద్రకాంత్ శ్రీను, గండు పిచ్చయ్య, తెల్లబోయిన శ్రీను, దిలిప్,నగర ప్రచార కార్యదర్శి షేక్. షకినా, 21వ డివిజన్ షేక్ ఉస్మాన్, దాసరి వీర బాబు, యుజన నాయకులు వెంకట్, కందాల వీరెందర్ పాల్గొన్నారు.

# 'డబుల్' ఇండ్ల స్థలాలు కుదరవు

- రెండు, మూడు సార్లు తీసుకుంటామంటే ఊరుకోబోం
- విచారణ తర్వాతే అధికారులు నిర్ణయం తీసుకోవాలి
-డెస్క్ జర్నలిస్టులకూ అక్రిడిటేషన్లే ఇవ్వాలి
-టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశం తీర్మానం
-అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి వెల్లడి
-ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక,-అధ్యక్ష, కార్యదర్శులుగా మాధవ్, మూర్తి





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 4వ మహాసభలో మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీ మేరకు 48 గంటల్లోనే అక్రిడిటేషన్ల విషయంలో జీవో జారీ చేశారని, ఇండ్ల స్థలాల విషయంలో కూడా కొత్త సంవత్సరంలో తీపి కబురు అందిస్తామని చెప్పిన నేపథ్యంలో ఆ దిశగా కూడా నిర్ణయం తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఇండ్ల స్థలాల విషయం ప్రస్తుతం చర్చకు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ద్వారా గతంలో ఇంటిస్థలం తీసుకుని మరలా  కావాలని ముందుకు వస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంతవరకూ ప్రభుత్వం నుంచి లబ్ధిపొందని జర్నలిస్టుల పక్షానే తాము ఉంటామని స్పష్టం చేశారు.  ఖమ్మం గాంధీచౌక్ లోని ఓ హోటల్లో బుధవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఇండ్ల స్థలాలతో పాటు అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని కోరారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం రిపోర్టర్లతో సమానంగా అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో కొందరు జర్నలిస్టులు ఇప్పటికే సొసైటీ, బీపీఎల్ కోటా, జీవో నెం 58, 59 ద్వారా ఇండ్ల స్థలాలు పొందారని, తిరిగివారే మళ్లీ ముందు వరుసలో ఉంటున్నారని తెలిపారు. అధికారులు పూర్తి విచారణ చేసిన తర్వాతే అర్హులను గుర్తించాలని సూచించారు. దశాబ్దాలుగా జిల్లాలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న అనేకమందికి ఇప్పటికీ ప్రభుత్వం ద్వారా ఇండ్ల స్థలం రాలేదని, త్వరలో ఆ ఆశ నేరవేరనున్నదని చెప్పారు. జర్నలిస్టుల పక్షపాతిగా టీడబ్ల్యూజేఎఫ్ వారికి అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు. అదేవిధంగా టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అక్రిడిటేషన్ల విషయంలో 48 గంటల్లోనే మాట నిలబెట్టుకున్నారని, వచ్చే నెలలో ఇండ్ల స్థలాల విషయంలో కూడా తీపి కబురు అందిస్తారనే ఆకాంక్షను వెలిబుచ్చారు. డెస్క్ జర్నలిస్టులను వేరుచేసి వారికి అక్రిడిటేషన్ బదులు మీడియా కార్డును ఇవ్వాలని ప్రెస్ అకాడమీ చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు.

### ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

సమావేశంలో భాగంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దగ్గుపాటి మాధవరావు, సెక్రటరీగా నూకల రామచంద్రమూర్తి, కోశాధికారిగా ధనాలకోట రవికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### సీనియర్ జర్నలిస్టులకు సన్మానం

సీనియర్ జర్నలిస్టులు ప్రసేన్, పారుపల్లి కృష్ణారావు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు నాదెళ్ల శ్రీనివాస్ తదితరులను జిల్లా, ఖమ్మం నియోజకవర్గ కమిటీలు సన్మానించాయి. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవి కిరణ్, స్టేట్ కౌన్సెల్ సభ్యులు నలుబోల మధు శ్రీ, బాలకృష్ణ, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్ర మూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి వీసారపు అంజయ్య, ఉపాధ్యక్షురాలు భారతి, టీబీజేఏ ఫొటో %౭% వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొత్తా యాకేష్, అయ్యప్ప, దేవేందర్, మోహన్ రావు, బంక వెంకటేశ్వర్లు, శాబాదు కరుణాకర్ రెడ్డి, పెంద్ర అంజయ్య, షేక్ అమ్జద్, యాస లక్ష్మారెడ్డి, కొత్తా సుధాకర్, మేడా సంపత్, చల్లా నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు క్రిస్టియన్ సమాజానికి శుభాకాంక్షలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర క్రిస్టియన్ సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఏసు ప్రభువు జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్లు పరమ పవిత్రంగా భావిస్తూ క్రిస్మస్ ను భక్తిప్రపత్తులతో ఘనంగా జరుపుకుంటారని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ,దయ,శాంతి,సామరస్యం,కరుణ ఆనాడు,నేటికీ,ఏనాటికి కూడా ఆచరణీయం, అనుసరణీయమన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన హయాంలో అన్ని ధర్మాలను సమదృష్టితో ఆదరించారని, రాష్ట్రంలో శాంతి వెల్లివిరిసిందని, మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి విశేష ప్రాధాన్యతనిచ్చారని చెప్పారు.మైనారిటీలను ఉన్నత విద్యావంతులను చేసేందుకు గాను పెద్ద సంఖ్యలో గురుకులాలను ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను కేసీఆర్ అందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించాలని ఆసక్తి చూపే యువతకు  ఓవర్సీస్ స్కాలర్ షిప్పుల పేరిట 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని ఆయన వివరించారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రార్థనాస్థలాల మరమ్మత్తులు,సుందరీకరణకు నిధులు ఇచ్చేవారని, పేదలకు నూతన దుస్తులు బహుకరించడమే కాక ఏల్బీ స్టేడియంలో వేలాది మందిని ఆహ్వానించి విందు ఏర్పాటు చేసేవారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ఈ పండుగను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి భక్తిభావంతో, శ్రద్ధాసక్తులతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ క్రిస్టియన్ సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## టీ డబ్ల్యూ జె ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావుకు ఘన సన్మానం




**వైరా సూర్య ఆర్సీ ః**

వైరా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ వైరా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు 42 సంవత్సరాలుగా ఒకే వామపక్ష పత్రికలో పనిచేసి జిల్లాలో రాష్ట్రంలోనే మన్ననలు పొందిన టి డబ్ల్యూ జె ఎఫ్ ఖమ్మం వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న కృష్ణారావును బుధవారం ఖమ్మంలో జిల్లా కమిటీ సమావేశం లో జిల్లా టి డబ్ల్యూ జే ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అత్యంత ఘనంగా కృష్ణారావును  సన్మానించారు. ఈ సందర్భంగా టీవీ5 రిటైర్డ్ బ్యూరో ప్రసేన్ ఫ్రీలాన్ జర్నలిస్ట్  నాదెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ 42 సంవత్సరాల పత్రిక రంగంలో ఉంటూ ఎందరో జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచిన కృష్ణారావు జర్నలిస్టులందరికీ ఒక ఆదర్శమని  ధైర్యంగా నిబద్ధతగా పనిచేసి పత్రిక రంగంలో మనల్ని పొందారని ప్రతి జర్నలిస్టు కూడా ఆదర్శంగా తీసుకొని పత్రిక రంగంలో మెలగాలని  ఈ సందర్భంగా గుర్తు చేశారు అనంతరం పారుపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఈరోజు జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు సమాజంలో ఉన్న ప్రతి విషయాన్ని వెలికి తీసి ప్రజల ముందు ఉంచాలని తద్వారా ప్రభుత్వానికి చేరేలా వార్తలు ఉండాలని ఆకాంక్షించారు జిల్లాలో ఉన్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు  హెల్త్ కార్డులు అందించేలా అందరం కృషి సాధిద్దామని కృష్ణారావు తెలిపారు.నాకు సన్మానాలు పొగడ్తలు ఇష్టం లేకపోయినా ఈరోజు సభ పూర్వకంగా తప్పలేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరి అప్పయ్యకి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం శ్రీరాంనగర్ నివాసి నెల్లూరి అప్పయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈరోజు వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,మోతరపు సుధాకర్,మాజీ డీప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్..నాయకులు మాటేటి కిరణ్,రమేష్,రవి, కళ్యాణ్,జగదీశ్, సతీష్,నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## అన్నం సేవా ఫౌండేషన్ ఔదార్యం

**-చనిపోయాడనుకొన్న వ్యక్తి కుటుంబం చెంతకు చేరడం తో ఆనందం వ్యక్తం చేసిన బంధువులు**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం పరిసర ప్రాంతాలలో జూలై 8, 2021 ఒక మతిస్థిమితం లేని వ్యక్తి దీనస్థితిలో అచేతనంగా పడి ఉన్నాడని పోలీసులు, ప్రజల సమాచారం మేరకు అన్నం సేవా ఫౌండేషన్ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు తన సిబ్బందితో అక్కడికి వెళ్లి అతనిని ఆశ్రమానికి తీసుకువచ్చి మాసిన గడ్డం, జుట్టుతో ఉన్న అతనికి  క్షవరం చేసి, స్నానం చేయించి, మంచి బట్టలు వేసి తర్వాత మానసిక వైద్యుల చేత చికిత్స చేయించగా,తను కోలుకొని తన పేరు కనగాల చలపతిరావు, తండ్రి పేరు కృష్ణమూర్తి  తల్లి పేరు రామకోటమ్మ , ఊరు ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వత్సవాయి మండల కేంద్రం అని చెప్పడం జరిగిందనీ ,తను చెప్పిన సమాచారంతో వత్సవాయి తీసుకువెళ్లి తన అక్క కామినేని చంద్రావతి, మేనల్లుడు గోపి, కజిన్  చెన్నయ్య గ్రామ పెద్దల సమక్షంలో అన్నం శ్రీనివాస రావు వారికి అప్పజెప్పడం జరిగింది. ఇతను లారీ డ్రైవర్ గా గతంలో చేసేవాడని,తర్వాత వత్సవాయి మండల కేంద్రంలో పాన్ షాప్ కూడా నిర్వహించాడనీ తెలిపారు .గత 15 సంవత్సరముల నుండి మతిస్థిమితం లేక అక్కడ, ఇక్కడ తిరుగుతున్నాడనీ,ఇతను మరణించాడు అనుకొని తన తల్లి కూడా మనాదితో మంచాన పడి ఈ మధ్యకాలంలో మరణించిందనీ,కర్మ కాండలు కూడా సోదరి కుమారుడు కనగాల చెన్నయ్య  నిర్వహించారన్నారు.తను లేడు ఇక రాడు మరణించి ఉంటాడు అనుకొని గ్రామస్తులంతా  అనుకుంటున్నారని ,ఈ పరిస్థితుల్లో అతనిని చూసి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆనందానికి లోనయ్యారు. తమ్ముడిని అక్కకు, మేనల్లుడికి మేనమామను అప్పగించినందుకు కుటుంబ సభ్యులు అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలియజేసారు.

## క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకునే క్రిస్టమస్ వేడుకలను క్రైస్తవ కుటుంబ సభ్యులందరూ ఆనందంగా జరుపుకోవాలని మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు అన్నారు ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు కరుణామయుడు కరుణాకటాక్షాలు క్రైస్తవ సోదర సోదరీమణులు పై ఉండాలని మానవాళిపై శాంతి చేకూరాలని ఆయన కోరారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని ఎర్రాయి గూడెం గ్రామపంచాయతీ చింతలకట్ట గ్రామంలో రూ 10 లక్షల వ్యయంతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతలకట్ట గ్రామంలో వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిని గ్రామస్తులతో కలిసి సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊకె రమేష్, పి ఆర్ ఏ ఈ నవీన్, నాయకులు ఇది గణేష్, శివాజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** – టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో పశు వులకు నట్టల నివారణ మందులు బుధవారం పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వేశారు. ఈ కార్యక్రమాన్ని బొమ్మనపల్లి సర్పంచ్ కోరం సుజాత ప్రారంభించారు. ప్రభుత్వం ఉచితంగా ఈ మందు పశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పార్వతి, లక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – ఉమ్మడి ఖమ్మం,కొత్తగూడెం జిల్లాల క్రైస్తవ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాల నడుమ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి సన్మార్గంలో నడచుకోవాలని అన్నారు. యేసుక్రీస్తు కరుణ ప్రజలందరిపై ఉండాలని, క్రైస్తవులు సంతోషాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని లేళ్ల వెంకటరెడ్డి కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇల్లందు మండల బిసి సంఘం అధ్యక్షునిగా బండి వెంకటేశ్వర్లు




**ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)** – ఇల్లందు మండల బీసీ కుల సంఘాల అధ్యక్షునిగా బండి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ప్రసాద్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఇల్లందు మండలం మొండితోగు గ్రామపంచాయతీకి చెందిన వెంకటేశ్వర్లు మండలంలోని 29 గ్రామపంచాయతీలలోని బిసిలను సమన్వయం చేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తారని వారన్నారు.

## బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు "హెచ్ పి సి" వేతనలివ్వాలి

### కోల్ ఇండియా యాజమాన్యానికి వినతి పత్రం అందుచేత

### సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( ఎస్ సిసిడబ్ల్యుయు )



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** – తెలంగాణ లోని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ( హెచ్ పి సి) ఇవ్వాలని కోరుతూ బుధవారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు ఐఎఫ్టియు అనుబంధ ఎస్ సి సి డబ్ల్యు ఆధ్వర్యంలో సిఐఎల్ (కోల్ ఇండియా లిమిటెడ్)కలకత్తాలో ఆ సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో పని చేస్తున్న 35వేల మంది కార్మికులకు కూడా హెచ్పిసి వేతనాలు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. అనంతరం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ వెంకన్న, గోదావరి లోయ బొగ్గు గాని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్యలు మాట్లాడుతూ తెలంగాణ సింగరేణిలో సిఐఎల్ ఇచ్చిన జీవోలను వేతనాలను సర్కులర్ ని అమలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం తెలంగాణ సింగరేణి లోని కాంటాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలను ఎందుకు అమలు చేయడం లేదో కార్మికులకు చెప్పాలన్నారు. 2012 అక్టోబర్లో జరిగిన జె బి సి సి ఐ సమావేశంలో తీర్మానం చేసిన ఇప్పటివరకు సింగరేణి లో జే బి సీసీఐ వేతనాలు అమలు కావడం లేదని, కనీసం సిఐఎల్ కూడా వాటి గురించి పట్టించుకోవడంలేదని తక్షణమే దీనిపై దృష్టి సారిం చాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తమ జీవితాలను కోల్పోతున్న కార్మిక వర్గం కోసం తెలంగాణలో ప్రత్యేకంగా సింగరేణి విభాగం పై దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ సీనియర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం,జి ఎల్ బి కె ఎస్ రాష్ట్ర నాయకులు ఈ నరేష్,ఎస్సి సి డబ్ల్యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు యన్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి



కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)** – రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ముందుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న సిబ్బందికి అనువుగా పక్కనే ఉన్న భవనంలో విశ్రాంతి గదులను ప్రారంభించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చేలా బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై పట్టణ ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డిసెంబర్ నెల చివరి వారంలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో పోలీస్ సిబ్బంది తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌కు పాల్పడే వారిపై జరిమానాలు విధించాలని తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ విధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్‌లో అధికారులు, సిబ్బంది మధ్యలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం త్రీ టౌన్ సీఐ శివప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ సురేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ



తరగతులను ప్రారంభించిన అధ్యక్షురాలు జి. మధుర వాణి

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)** – కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వృత్తి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సేవా సమితి అధ్యక్షురాలు జి. మధురవాణి పేర్కొన్నారు. బుధవారం సి.ఈ.ఆర్ క్లబ్ లో కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతమ్ పూర్, రామవరం సేవా సభ్యులతో జ్యూట్ బ్యాగ్ తయారీ ఉచిత వృత్తి శిక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఎం.ఎస్.ఎం.ఈ సహకారంతో సింగరేణి కొత్తగూడెం ఏరియా నందు ఉచిత జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కోర్సులను ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ ఆరువారాల పాటు ఉంటుందని, ఈ శిక్షణకు ఎం.ఎస్.ఎం సంస్థ నందు శిక్షణ ప్రావీణ్యం కలిగిన ముగ్గురు ట్రైలర్స్ తో ఆసక్తి కలిగి దరఖాస్తు చేసుకున్న మహిళలందరికీ ఈ శిక్షణను నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎం.ఎస్.ఎం.ఈ (మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్) సంస్థ నుండి అసిస్టెంట్ డైరెక్టర్, దినేష్ వాషిస్ట్, బి. వరలక్ష్మి, బి.స్వప్న, వి.మాధురి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం సేవా అధ్యక్షురాలు ఈ ఆర్థిక సంవత్సరం లో ఇతర వృత్తి శిక్షణ తరగతులు (టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్) కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు మధుర వాణి షాలెం రాజు ప్రారంభించడం జరిగిందన్నారు. ముందుగా కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలకు సేవా సెక్రటరీ వై. అనిత పుష్పగుచ్ఛంతో ఆహ్వానం పలికినారు. తదనంతరం సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. సింగరేణి సేవా సమితి ద్వారా ఈ ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు హాజరై నిరుద్యోగ మహిళలు, గృహిణులు వారి కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చాలన్నారు. వారు ఈ శిక్షణ తరగతులకు శ్రద్ధగా హాజరై నేర్చుకోవాలని,ఇతరులకు నేర్పించాలన్నారు. సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిని శిక్షణను పొంది ఆర్థిక లబ్ధిని పొందవలసిందిగా సేవా సభ్యులకు తెలియజేయడం జరిగింది. అనంతరం సేవా అధ్యక్షురాలు గత ఆర్థిక సంవత్సరంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమములో ఏజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఎం.ఎస్.ఎం.ఈ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్, దినేష్ వాషిస్ట్ మరియు బి. వరలక్ష్మి, బి.స్వప్న, వి. మాధురి, సేవా సెక్రటరీ వై. అనిత, సీనియర్ పిఓ.మజ్జి. మురళి, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, శిక్షణ తరగతులు ఇచ్చు ఫ్యాకల్టీ మరియు ఇతర సేవ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సరికొత్త పాలనా పర్వం ప్రారంభమైందా!





## డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సంస్కరణల వైపు అడుగులు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** దశాబ్ద కాలం నాటి నిరీక్షణకు తెరదించుతూ, సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్,వెల్ఫేర్)గా 2015 బ్యాచ్‌కు చెందిన డైరెక్ట్ ఐఏఎస్ అధికారి గౌతమ్ పొట్రు బాధ్యతలు చేపట్టాక సంస్థలో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయని పలువురు కార్మికులు కార్మిక వర్గ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2014లో టి. విజయ్ కుమార్ (ఐఏఎస్) బదిలీ తర్వాత, దాదాపు పదేళ్ల పాటు ఈ కీలకమైన పదవికి రెగ్యులర్ డైరెక్టర్ లేకపోవడం సంస్థ కార్యకలాపాలపై ప్రభావం చూపింది. అయితే, జూన్ 2025లో గౌతమ్ పొట్రు నియామకంతో సింగరేణిలో పాలనా సంస్కరణలు ఊపందుకున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### దశాబ్ద కాలపు లోటు పూడ్చిన ప్రభుత్వం

సింగరేణిలో డైరెక్టర్ (పా) పదవి అత్యంత కీలకమైనది. పర్సనల్, వెల్ఫేర్, ఇండస్ట్రియల్ రిలేషన్స్, రిక్రూట్‌మెంట్, సీఎస్ఆర్ ( సిఎస్ఆర్), లీగల్, ఎడ్యుకేషన్ వంటి సుమారు పదికి పైగా ముఖ్యమైన విభాగాలు ఈ డైరెక్టర్ పరిధిలోకి వస్తాయి. గత పదేళ్లుగా అదనపు బాధ్యతల (అడిషనల్ ఛార్జ్) తో కొనసాగిన ఈ పోస్టులో కేవలం రోజువారీ పనులు మాత్రమే సాగాయి తప్ప, సంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకున్న దీర్ఘకాలిక ప్రణాళికలు కొరవడ్డాయని తెలుస్తోంది.గౌతమ్ పొట్రు రాకతో ఈ పరిస్థితి పూర్తిగా మారుతుండటం గమనార్హం.

### విలక్షణమైన శైలి.. ప్రచారానికి దూరం

సాధారణంగా ఐఏఎస్ అధికారులు, ముఖ్యంగా 'డైరెక్ట్ ఐఏఎస్' అధికారులు తమ విధి నిర్వహణలో విలక్షణంగా ఉంటారు. గౌతమ్ పొట్రు కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఫోటో షూట్లు, ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పవచ్చు. గతంలో శ్రీరామ్ తరణికాంతి, పవిత్రన్ కుమార్ (ఐఆర్ఎస్) వంటి అధికారులు తమదైన ముద్ర వేయగా, ఇప్పుడు గౌతమ్ పొట్రు అదే స్థాయి నిబద్ధతతో సంస్థను ముందుకు నడిపిస్తున్నారు.

### సంస్కరణల దిశగా అడుగులు

గౌతమ్ పొట్రు బాధ్యతలు చేపట్టిన తక్కువ కాలంలోనే తనదైన ముద్ర వేశారు. ఆయన ముఖ్యంగా కింది అంశాలపై దృష్టి సారించారు.వ్యయ నియంత్రణ (కాస్ట్ కంట్రోల్) సంస్థ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు అనవసరపు ఖర్చులను తగ్గించడం వంటి వాటిపై దృష్టి సాధించారు.మానవ వనరుల సద్వినియోగం కోసం ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఉత్పాదకతను పెంచడంపై దృష్టి సారించినట్లు విశ్వాసనీయంగా తెలుస్తోంది.పారదర్శకత, జవాబుదారీతనంతొ పాటు పరిపాలనలో పూర్తిస్థాయి పారదర్శకత తీసుకురావడం ద్వారా అవినీతికి తావులేకుండా చూడటంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.సమాలోచనల విధానంతోనే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చునని అభిప్రాయం ఆయన అనుసరిస్తున్న విధానాలు తెలుస్తున్నాయి. కార్మిక సంఘాలు, అధికారుల సంఘాలతో చర్చించి, అందరినీ సమన్వయం చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది.ట్రేడ్ యూనియన్లు, సింగరేణి శ్రేయోభిలాషులు ఎప్పటి నుంచో కోరుతున్న విధంగా ఒక పూర్తిస్థాయి విజన్ ఉన్న అధికారి నాయకత్వంలో సంస్థలో నూతన ఉత్తేజం కనిపిస్తోంది. గౌతమ్ పొట్రు అమలు చేస్తున్న ఈ సంస్కరణలు సింగరేణిని దేశంలోనే అత్యుత్తమ సంస్థగా తీర్చిదిద్దుతాయని కార్మికులు, అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చుంచుపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

## ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు ఎండీ రజాక్.



**కొత్తగూడెం సింగరేణి( )=** చుంచుపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచులకు ఘనంగా సత్కరించారు. బుధవారం కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు ఎండి రజక్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి.శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి రాజకీయ వ్యూహలతో మండల పరిధిలోని రుద్రంపూర్ గ్రామ పంచాయితిలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బానోత్ కేస్లీ అత్యధిక మెజార్టీతో గెలవడం జరిగినదన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లోఐ ఎన్ టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలోసర్పంచ్ కేస్లీ ని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కేస్లీ మాట్లాడుతూనా గెలుపుకు సహకరించినకాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపినారు. అదేవిదంగా తన గెలుపులో కీలక పాత్ర వహించిన ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిచిన కేస్లీ రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందేలా చూడాలని సూచించారు. గ్రామ ప్రజలకు అండగా నిలిసి వారి గుండెల్లో సుస్థిర స్థానం పొందాలని పేర్కొన్నారు. రానున్న ఏ ఎన్నికైలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచే విధంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బూటుక రాజేశ్వర్ రావు, జీదుల రాజేశ్వర్ రావు, మల్లారపు కొమరయ్య, కాల్వ నాగభూషణం, విప్లవ రెడ్డి, సీతారామరాజు, చిలక రాజయ్య, గోపు కుమార్, మల్లికార్జున్, మోహన్ రెడ్డి, కుమార్, మంద సంజీవ్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులను కాపాడాలి

## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్ ) –** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు.వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ మరియు వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్స్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# డీఎల్ఆర్ కార్మికుడికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

## సహకరించిన జిఎం దామోదర్,ఇతర సంఘాల నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న సెంట్రల్ వర్క్ షాప్ డీఎల్ఆర్ కార్మికుడు కరీం కు బుధవారం ఆర్థికసాయం చేసి మానవతను చాటుకున్న సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులు.డిఎల్ఆర్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్న కరీం అనే కార్మికుడు గత నాలుగు నెలలుగా అనారోగ్య సమస్యతో విధులకు హాజరు కాకపోవడంతో కుటుంబ భారం అయింది. అతని ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్న విషయం తెలుసుకున్న సెంట్రల్ వర్క్ షాప్ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి ఏ. నరేష్ వారికి ఆర్థిక సాయం చేద్దామని కోరిన వెంటనే కార్మికులకు,ఇతర సంఘాల నాయకులు ముందుకొచ్చారు. కరీం కు రూ 27వేలు ఆర్థికసాయం జిఎం దామోదర్ చేతులమీదుగా అందజేశారు. అదేవిధంగా ప్రేమ్ భాయ్ అనే మరో డీఎల్ఆర్ కార్మికురాలు అనారోగ్య సమస్యతో బాధపడుతుండడంతో ఆమెకు మరో రూ 3వేలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ ఉమామహేశ్వరరావు, ఐ ఎన్ టీ యు సి పిట్ కార్యదర్శి పరమేష్ రాజు,గుర్తింపు సంఘం నాయకులు పల్నాటి ప్రశాంత్, సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులు, డిఎల్ఆర్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా ముందస్తుగా క్రిస్మస్ సంబరాలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–**

స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణములో ముందస్తుగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో చిన్నారులు ఎంజిల్స్ గాను, శాంతాక్లాజ్ల వేషాధారణలతో పాటు పశు వుల పాకలో బాలయేసు, క్రిస్మస్ , ఇఫిల్ టవర్ విద్యుత్ కాంతుల అలంకరణలు చూపరులను ఆకట్టుకున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం భారతీయతని విద్యార్థులు సహోదర భావాలని కల్గి ఉండాలని, మతమేదైన మానవహితమే ప్రభోదిస్తుందని పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

# మొక్కు చెల్లించుకున్న కీసరి లాలు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని స్థానిక మర్కోడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుతారి రమాదేవి అత్యధిక మెజార్టీతో గెలిస్తే ముత్యాలమ్మ కు 30 కొబ్బరికాయలు కొడతానని కీసరి లాలు మొక్కుకున్నారు. ఈ మేరకు మొక్కుకున్న మొక్కుని ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి గెలవగానే బుధవారం కీసరి లాలు కావేరి దంపతులు వారి గ్రామంలోని ముత్యాలమ్మ గుడి దగ్గర వెళ్లి కొబ్బరికాయలు కొట్టి ఆ దేవతి దేవుడు కృపకు మొక్కు చెల్లించుకున్నారు.

# గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి రావాలి

**జిల్లా క్రీడల అధికారి ఎం పరంధామ రెడ్డి**





**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ములకలపల్లి మండలం కమలాపురం గ్రామంలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి ఒలింపిక్ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభావంతమైన క్రీడాకారులు ఉన్నారన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యతగా జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం ద్వారా గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించవచ్చని చెప్పారు. ఇలా చేస్తే జిల్లా స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వచ్చి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. కమలాపురం వంటి గ్రామంలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి సుమారు 200 మంది అథ్లెట్లు పాల్గొనడం ఎంతో సంతృప్తిని కలిగించిందని తెలిపారు. ఈ విధంగా గ్రామీణ క్రీడాకారులు మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్‌ను ఆయన అభినందించారు. అనంతరం విజేతలకు అంతర్జాతీయ క్రీడాకారుడు అస్సం వెంకటేశ్వర్లు మెడల్స్ అందజేశారు. కమలాపురం గ్రామ సర్పంచ్ వగ్గల రాధా, ఉపసర్పంచ్ చిటికె లక్ష్మీ, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహేందర్, జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర పర్యవేక్షణలో పీడీ శ్వేత, అథ్లెటిక్స్ కోచ్‌లు నాగరాజు, ఎర్రయ్య, ఎండ్ అక్బర్, రాణి, కోటి తదితరులు పాల్గొన్నారు.

# మరనాత చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించు మరనాత (కమలాకర్) చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ లంకపల్లి వీరభద్రం పాల్గొని ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పేదలకు బట్టలు పంపిణీ చేశారు. మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీ ప్రెసిడెంట్ పాస్టర్ గుగులోతు రామచందర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో తాసిల్దార్ పాల్గొని, క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పాస్టర్, వైస్ ప్రెసిడెంట్ ఉండం నరేష్, జాయింట్ సెక్రటరీ ఎం మార్కు, సభ్యులు బి అబ్రహం, సలహాదారులు ఎం దావీదు, సిస్టర్స్ తారాబాయి, స్వతంత్ర, మరియమ్మ, సోనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి



**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) –** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 34 అండర్ ఇన్వెస్టిగేషన్ అట్రాసిటీ కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిబంధనల ప్రకారం విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అత్యాచారానికి గురైన మహిళలకు భరోసా కల్పించేందుకు భరోసా కేంద్రం ద్వారా అవసరమైన సహాయం, మానసిక ధైర్యం అందేలా చూడాలని సూచించారు. అలాగే పాఠశాల స్థాయిలోనే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన సమాచారం ఆధారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు స్థితిగతులపై సమగ్ర నివేదికలు అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని, వాటిపై క్షేత్రస్థాయిలో కమిటీల ద్వారా యువతకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో జనవరి 18, 19 తేదీల్లో కమిటీ సభ్యులను హైదరాబాద్ శిక్షణ కేంద్రాలు, పాల్వంచలోని చరిత ఆర్గానిక్ ఫారం, పట్టుపురుగుల పరిశ్రమ, లోతువాగులోని సమీకృత వ్యవసాయం, మోరంపల్లి బంజర మోడల్ ఫామ్ హౌస్, మిట్టగూడెం చేపల పెంపకం యూనిట్‌లకు అధ్యయన సందర్శనకు తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టపరమైన అన్ని నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. బాధితుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, కేసుల విచారణలో ఎలాంటి అలసత్వం వహించబోమన్నారు. బాధితులు న్యాయం పొందే వరకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైతే ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సూపరిడెంట్ హనుమంతరావు, సీనియర్ సహాయకులు ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అండ్ మహా ఎడిటింగ్ కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీబాయి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ వద్ద విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నిరసన






**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న హింసకు, మారణహోమానికి నిరసనగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద విశ్వహిందూ పరిషత్– బజరంగ్దళ్, దుర్గావాహిని ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. బంగ్లాదేశ్ లో హిందువులకు రక్షణ కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం లోని పరిపాలన అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా బంగ్లాదేశ్ లోని హిందువులకు రక్షణ కల్పించాలనీ, బంగ్లాదేశ్ లో జరుగుతున్న మతోన్మాద జిహాదీల దాడులను యవత్ ప్రపంచ ఖండించాలనీ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ..భారత ప్రభుత్వం వెంటనే స్పందించి బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరారు. కాగా అవసరమైతే ఆపరేషన్ సింధూర్ లాంటి చర్యలకు పూనుకోవాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు , విభాగ్ మాతృశక్తి సంయోజిక రేగడి విజయలక్ష్మి , జిల్లా ఉపాధ్యక్షులు రామాయణం శర్మ , జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్ , జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ కూసన సాగర్ , బజరంగ్దళ్ జిల్లా సహ సంయోజక్ మధుసూదన చారి, జిల్లా దుర్గావాహిని సంయోజిక గంగాధరి ఇందుమతి , దుర్గావాహిని జిల్లా సహ సంయోజిక గొడ్ల ఇందుమతి , దుర్గావాహిని జిల్లా బాల సంస్కార కేంద్ర ప్రముఖ్ గొడ్ల సాయిశ్రీ, జిల్లా సామాజిక సమరసతా ప్రముఖ్ గొడ్ల రాజయ్య , బజరంగ్దళ్ కొత్తగూడెం నగర సంయోజక్ కిరణ్, బజరంగ్దళ్ పాల్వంచ ప్రఖండ సంయోజక్ రామగిరి ప్రసాద్ , పాల్వంచ ప్రఖండ కార్యదర్శి దాసరి మాధవరావు గారు, పాల్వంచ ప్రఖండ ఉపాధ్యక్షులు చల్లా లింగన్న, పాల్వంచ ప్రఖండ మాతృశక్తి సంయోజిక మందా వెంకటరమణ, పాల్వంచ ప్రఖండ మందిర అర్చక పురోహిత్ ప్రముఖ్ రాజాచార్యులు, భద్రాచలం ప్రఖండ అధ్యక్షులు తాటిపాముల తిరుపతి రావు , భద్రాచలం ప్రఖండ కార్యదర్శి కొమర్రాజు నాగేశ్వరరావు , కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.